జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు


9440231967, 7989694528

కృష్ణ | శుక్రవారం 2 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 02 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఏపీపై కాంగ్రెస్ ఫోకస్



ఏపీపై కాంగ్రెస్ హై కమాండ్ ఫుల్ ఫోకస్

వచ్చే ఎన్నికల నాటికి బలంగా ఉనికి చాటాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ

ఎందుకంటే ఏపీ అసెంబ్లీతో పాటే సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి.


ఆ సమయానికి పార్టీ బలం పుంజుకునేలా చేయాలన్నది అధినాయకత్వం ఆలోచన

ముఖ్యంగా ఏపీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రియాంక గాంధీ చూస్తున్నారు

ఆమె నేరుగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది

క్షేత్రస్థాయిలో పరిణామాలను ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చేస్తున్నట్లు సమాచారం

3



## ఆపరేషన్ సిందూర్‌తో డీఆర్డీవో ఆయుధాల సత్తా ఏంటో అందరికీ తెలిసింది

- డీఆర్డీవో 68వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్
- ఆపరేషన్ సిందూర్‌లో డీఆర్డీవో ఆయుధ వ్యవస్థలది కీలక పాత్ర అని ప్రశంస
- 'సుదర్శన చక్ర' రూపకల్పన బాధ్యత డీఆర్డీవోదేనని వెల్లడి
- రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్‌ను సంస్థ బలోపేతం చేస్తోందని వ్యాఖ్య
- ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని మరింత ప్రోత్సహించాలని సూచన

# 2025 సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌కు ఒక కొత్త అధ్యాయం

2025లో ఏపీ ప్రస్థానంపై జాతీయ మీడియాలో ప్రత్యేక కథనం

ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన


తిరిగి ప్రారంభమైన అమరావతి రాజధాని నిర్మాణ పనులు

విశాఖలో గూగుల్ భారీ డేటా సెంటర్ ఏర్పాటు ప్రకటన

రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల ఆకర్షణ

ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రభుత్వ ప్రణాళికలు

'సూపర్ సిక్స్' హామీల అమలుతో పరుగులు తీస్తున్న సంక్షేమం




**అమరావతి**

2025 సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌కు ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించింది. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం... అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించడం, భారీ పెట్టుబడులను ఆకర్షించడం, ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రయాణం వంటి కీలక పరిణామాలకు ఈ ఏడాది సాక్ష్యంగా నిలిచింది. ఎన్నికల హామీకి అనుగుణంగా రాజధాని పనులను పట్టాలెక్కించడం ఈ ఏడాదికే తలమానికంగా నిలిచింది. ఈ మేరకు జాతీయ మీడియా సంస్థ ఐఏఎన్ఎస్ ఓ కథనం వెలువరించింది. దాదాపు పదేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన - మిగతా3లో



# ఫేక్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రద్దు

నూతన ఏడాది రైతులకు కొత్త సంవత్సర కానుక

22ఎ జాబితా నుండి ఐదు రకాల భూముల తొలగింపు

రెండు నెలల్లో ఫ్రీ హోల్డ్ భూములపైనా నిర్ణయం

ఫైల్‌పై సంతకం చేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి**

రాష్ట్ర ప్రజలకు రెవెన్యూ శాఖ కొత్త సంవత్సర కానుక నిచ్చింది. 22ఎ జాబితాలో ఉన్న 5 రకాల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించింది. ఈమేరకు రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ కొత్త సంవత్సరంలో తొలి ఫైలుపై సంతకం చేశారు. - మిగతా3లో



## ఫాస్టాగ్‌లపై కేంద్రం శుభవార్త... వాహనదారులకు భారీ ఊరట

- కార్లు, జీపులు, వ్యాన్ల ఫాస్టాగ్‌లకు కేవైసీ ప్రక్రియను రద్దు చేసిన ఎన్ హెచ్ఏఐ
- ఫిబ్రవరి 1నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధనలు
- ఫిర్యాదులు వస్తే తప్ప పాత ఫాస్టాగ్‌లకు కూడా కేవైవీ అవసరం లేదన్న సంస్థ
- యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్‌తో వివరాల వెరిఫికేషన్
- ఫాస్టాగ్ జారీ చేసే బ్యాంకులకే పూర్తిస్థాయి ధృవీకరణ బాధ్యత

## అత్యాధునిక హంగులతో వందే భారత్ స్లీపర్

తొలి రైలు పరుగులు పెట్టేది ఈ రూట్‌లోనే..!

గువాహటి-కోల్‌కతా మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు

త్వరలోనే జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాని మోదీ

మొత్తం 16 కోచ్‌లు.. 823 మంది ప్రయాణించేలా ఏర్పాట్లు

3 ఏసీ టికెట్ ధర సుమారు రూ. 2,300గా నిర్ణయం



# రికార్డు స్థాయిలో జీఎస్టీ ఆదాయం... డిసెంబరులో భారీ వసూళ్లు




- 2025 డిసెంబరులో రూ.1.74 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు
- 2024 డిసెంబరుతో పోలిస్తే 6.1 శాతం వృద్ధి నమోదు
- పన్ను రేట్ల తగ్గింపు ఉన్నప్పటికీ పెరిగిన వసూళ్లు
- ఫిబ్రవరి 1 నుంచి పొగాకు ఉత్పత్తులపై కొత్త పన్నుల విధానం

# చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు

కేసీఆర్ విమర్శలు దుర్మార్గం: ఏపీ మంత్రి ఆనం

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఫైర్

కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు దుర్మార్గమైనవని వ్యాఖ్య

కేసీఆర్‌కు నచ్చితే ఎంత, నచ్చకపోతే ఎంత అంటూ ఫైర్

చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం మొదలైందన్న ఆనం

ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని ఆరోపణ



# 2025 సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌కు ఒక కొత్త అధ్యాయం

-మొదటిపేజీ తరువాయి

అమరావతి పనులను, 2025 మే 2న ఆయన చేతుల మీదుగానే మళ్లీ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కలల ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకెళ్తున్నారు. హైకోర్టు, శాసనసభ, సచివాలయం, హెచ్‌ఓడీ టవర్ల వంటి రూ. 56,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు తిరిగి మొదలయ్యాయి. 2028 మార్చి నాటికి ఈ పనులు పూర్తిచేస్తామని సీఎం ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో అమరావతిలో రెండో దశ భూ సమీకరణకు కూడా శ్రీకారం చుట్టారు. అమరావతిని అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో 'క్వాంటమ్ వ్యాలీ'గా అభివృద్ధి చేయాలనే ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటించింది.

రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహంలో విశాఖపట్నంలో గూగుల్ తన అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం ఒక మైలురాయిగా నిలిచింది. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొన్న ప్రకారం, ఈ పరిణామం విశాఖ రూపురేఖలను మార్చేస్తుందని ఐటీ మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. గూగుల్ ఐదేళ్లలో పెట్టనున్న 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1.88 లక్షల మందికి ఉపాధి లభించనుంది. గత 16 నెలల్లో రాష్ట్రం 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 10 లక్షల కోట్లు) పెట్టుబడులను ఆకర్షించిందని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ఏకంగా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో 610 ఎంఓయూలు కుదిరాయి.

రాష్ట్రంలో మూడు ఆర్థిక కారిడార్లను అభివృద్ధి చేస్తూ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం, అమరావతి, రాయలసీమ ప్రాంతాల్లో ఈ కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలన్న 'సూపర్ సిక్స్' హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సంక్షేమ రంగంలోనూ ప్రభుత్వం తనదైన ముద్ర వేసింది. 'తల్లికి వందనం' పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 10,090 కోట్లు అందించారు. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే, 'అన్నదాత సుఖీభవ' కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,310 కోట్లు జమ చేశారు. ఎన్టీఆర్ భరోసా కింద 63 లక్షల మందికి ఏటా రూ. 33,000 కోట్ల పింఛన్లు అందిస్తున్నారు. పరిపాలనలో పారదర్శకత కోసం వాట్సాప్ గవర్నెన్స్, విపత్తుల నిర్వహణలో డేటా ఆధారిత నిర్ణయాలు వంటి ఆధునిక పద్ధతులను ప్రభుత్వం అనుసరిస్తోంది. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో 'పీ4' (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ప్రారంభించడం ఈ ఏడాదిలోని మరో విశేషం. మొత్తం మీద 2025 సంవత్సరం అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్ ప్రణాళికలతో ఏపీకి ఒక బలమైన పునాది వేసింది.

# ఏపీని భయపెడుతున్న స్క్రబ్ టైఫస్..

# 2 వేలకు పైగా పాజిటివ్ కేసులు..

**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్‌లో స్క్రబ్ టైఫస్ వ్యాధి కలకలం రేపుతోంది. ఇప్పటికే 22 మంది మరణించగా.. గడిచిన రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. చిత్తూరు జిల్లాలో అత్యధిక కేసులు నమోదవుతుండగా.. తర్వాత స్థానాల్లో తిరుపతి, కాకినాడ, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఇక్కడ కూడా స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్నాయి. అపరిశుభ్రత, అవగాహన లోపమే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. సకాలంలో గుర్తిస్తే ప్రాణాపాయం ఉండదని వైద్యులు సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్క్రబ్ టైఫస్ వ్యాధి వణికిస్తోంది. రోజురోజుకు రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ కేసులు, మరణాలు గణనీయంగా పెరుగుతున్నాయి. అయితే ఏపీలో స్క్రబ్ టైఫస్ కేసులు గత రెండు సంవత్సరాల నుంచే నమోదవుతున్నా... అధికారికంగా మరణాలు సంభవించినట్లు వివరాలు లేవు. కానీ ఈ సంవత్సరం మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఇప్పటి వరకు ఏపీలో స్క్రబ్ టైఫస్ బారిన పడి 22 మంది మరణించారు. గత రెండేళ్ల నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 2 వేలకు పైగా పాజిటివ్ కేసులు నమోదు కాగా... అత్యధికంగా చిత్తూరు జిల్లాలో ఎక్కువ కేసులు నమోదయ్యాయి. రెండేళ్ల నుంచి ఏపీలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు అవుతున్నాయి. 2023లో 548, 2024 సంవత్సరంలో 514 కేసులు నమోదు కాగా... ఈ సంవత్సరం ఇప్పటి వరకు 491 కేసులు నమోదయ్యాయి. మరో వైపు తిరుపతి జిల్లాలోనూ కేసులు పెరుగుతున్నాయి.




కాకినాడ, విశాఖపట్నం జిల్లాలు కూడా ఆందోళనకర సంఖ్యలో స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్నాయి.పరిసరాల అపరిశుభ్రత, అవగాహన లేమి స్క్రబ్ టైఫస్ వ్యాప్తికి ప్రధాన కారణాలు అంటున్నారు. అయితే స్క్రబ్ టైఫస్ వ్యాధిని సకాలంలో గుర్తిస్తే పెద్దగా సమస్య ఉండదని వైద్యులు చెబుతున్నారు. కానీ చాలామంది జ్వరానికి వాడే సాధారణ మందులు వాడి, పరిస్థితి తీవ్రమయ్యాకే ఆసుపత్రులకు వెళున్నారని తెలిపారు. అందువల్లే ప్రాణాపాయం ఏర్పడుతోంది. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, వ్యాధి నివారణ చర్యలపై అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యం అంటున్నారు నిపుణులు.అపరిశుభ్ర పరిసరాలు, వ్యవసాయ ప్రాంతాలు, తేమ ఎక్కువగా ఉండే పొదల్లో తేవీటి పురుగు (చిగ్గర్ మైట్) ఎక్కువగా తిరుగుతుంది. దీని కాటు వల్లే స్క్రబ్ టైఫస్ వస్తుంది. ఈ పురుగు కొత్తది కాదని, ఏళ్లుగా ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే గత కొన్నాళ్లుగా ఈ పురుగు ఎందుకు ప్రమాదకరంగా మారిందనేది నిపుణులకు ఇంకా అంతుచిక్కడం లేదు. దేశవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్నా... ఆంధ్రప్రదేశ్‌లోనే మరణాలు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది.స్క్రబ్ టైఫస్ కేసులు మరింత పెరుగుతుండటంతో... దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయడానికి, బ్యాక్టీరియాలోని రకాలను గుర్తించడానికి జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి సంవత్సరం ఒక అంటువ్యాధి ప్రజారోగ్యానికి సవాలుగా మారుతున్న నేపథ్యంలో... వైద్య రంగ నిపుణులను సలహాదారులుగా నియమించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాజాగా, అంటువ్యాధుల నివారణకు జాతీయ వైద్య సంస్థలు, కీలక రంగాల నిపుణులతో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఈ టాస్క్‌ఫోర్స్ వ్యాధి నియంత్రణకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తుంది.

# నాల్కో ప్రకటనతో గిరిజనుల ఆందోళన

**విజయనగరం :** ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులోని కొటియా వివాదస్పద గ్రామాల్లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కొటియా ప్రాంతంలో బాక్సైట్ తవ్వకాలు ప్రారంభిస్తామంటూ నాల్కో కంపెనీ చేసిన ప్రకటనతో అక్కడి గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివాదాల్లో ఉన్న కొటియా భూభాగం ఏ రాష్ట్రానికి చెందిందో క్లారిటీ లేకుండా ఒరిస్సా అనుమతులు ఇవ్వడంపై కొటియావాసులు ఆందోళనకు దిగుతున్నారు. కొటియా ప్రాంతంలో ఎలాంటి కార్యకలాపాలు జరపకూడదని సుప్రీంకోర్టు స్టేటస్-కో ఉన్నప్పటికీ బాక్సైట్ తవ్వకాలు ఎలా సాధ్యమవుతాయని ప్రశ్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం మన్యం జిల్లా, ఒడిశాలోని కోరాపుట్ జిల్లా సరిహద్దుల్లో ఉన్న ఈ ప్రాంతం అత్యంత విలువైన ప్రాంతం. ఈ ప్రాంతంలోని 22 గ్రామాలు ఏ రాష్ట్రానికి చెందుతాయన్నది దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదం. ఈ భూభాగం తమదంటే తమదంటూ ఇరు రాష్ట్రాలు కోర్టు మెట్లక్కాయి. దీంతో భూభాగం ఏ రాష్ట్రానికి చెందిందో పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని అప్పటి వరకు ఈ ప్రాంతంలో ఇరు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రం కూడా ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకూడదని 1968 డిసెంబర్ 2న సుప్రీంకోర్టు స్టేటస్-కో ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి యథాతథ స్థితి కొనసాగాల్సి ఉంది. అలా ఈ ప్రాంతవాసులకు ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు ఇవ్వొచ్చు కానీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం మాత్రం కుదరదు. అలా ఇచ్చిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఏపి ప్రభుత్వం అమలుచేస్తుంది.. కానీ ఒరిస్సా ప్రభుత్వం మాత్రం కోర్టు తీర్పుకు విరుద్ధంగా.. కొటియాను అన్నివిధాలా అభివృద్ధి చేస్తూ తమ అధీనంలోకి తీసుకునేలా దూకుడుగా ముందుకు వెళ్తుంది. ఇక్కడ ఉన్న 22 గ్రామాల్లో ఒడిశా ప్రభుత్వ భవనాలు, రోడ్లు ఇతర మౌలిక వసతులు కల్పిస్తూ ముందుకు వెళ్తుంది. అలాగే ఏపీ అధికారులు, ప్రభుత్వ సిబ్బంది ఈ ప్రాంతంలో ఏమైనా ప్రభుత్వ పథకాల కోసం వెళ్తే వారిని కొటియా గ్రామాల నుండి బలవంతంగా వెనక్కి పంపిస్తుంది. పలువురుపై కేసులు కూడా పెడుతుంది. ఈ క్రమంలోనే కొటియావాసులు సైతం తాము ఏపీతో ఉంటామని ఒడిశాలో ఉండమని ఆందోళనలు చేపడితే.. అలా ఆందోళనకు దిగిన వారిపై సైతం కేసులు పెడుతుంది ఒడిశా ప్రభుత్వం. అలా ఎప్పటికప్పుడు కొటియా ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు తాజాగా బాక్సైట్ గనుల అంశం మళ్లీ కొటియాలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీస్తుంది. 2026 కొత్త సంవత్సరంలో కొటియా సమీపంలోని పొట్టంగి ప్రాంతంలో సుమారు 660 హెక్టార్లు, అంటే దాదాపు 1750 ఎకరాల్లో నాల్కో సంస్థకు బాక్సైట్ తవ్వకాలు ప్రారంభించేందుకు ఒడిశా ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. దీంతో కొటియా ప్రాంత గిరిజనుల్లో ఒక్కసారిగా ఆందోళన మొదలైంది. కొటియా పరిధిలో నివసిస్తున్న గిరిజనుల్లో ఒక్కసారిగా భయం నెలకొంది. బాక్సైట్ తవ్వకాలు జరిగితే తమ గ్రామాల పరిస్థితి ఏంటి? పోడు వ్యవసాయం చేసుకొని బ్రతుకుతున్న తమ భూములు పరిస్థితి ఏంటి? తమ అటవీ హక్కులు, జీవనాధారం ఏమవుతాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తవ్వకాలు ఎలా చేస్తారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకు ఒడిశా ప్రభుత్వం ఎలా అనుమతిస్తుంది అని నిలదీస్తున్నారు.తవ్వకాలు చేస్తే మేం ఎక్కడికి వెళ్లాలి? ప్రభుత్వం మాకు ముందుగా చెప్పాలి కదా అని నిలదీస్తున్నారు. ఇదిలా ఉండగా, నాల్కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బ్రిజేంద్ర ప్రతాప్ సింగ్ వచ్చే జూన్ నాటికి బాక్సైట్ తవ్వకాలను ప్రారంభించాలన్న లక్ష్యంతో ఉన్నామని వెల్లడించారు. ఒడిశాలోని పొట్టంగి ప్రాంతంలో బాక్సైట్ గనుల అభివృద్ధి ద్వారా అల్యూమినియం వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు. గనుల అభివృద్ధి బాధ్యతలను దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థకు కూడా అప్పగించినట్టు చెప్పారు. కోరాపుట్ జిల్లా దామనోడి అల్యూమినా రిఫైనరీ సామర్థ్యాన్ని ప్రస్తుత 22.75 లక్షల టన్నుల నుంచి మరో 10 లక్షల టన్నులకు పెంచాలని నాల్కో లక్ష్యంగా పెట్టుకుంది. ముడి పదార్థాల కోసం ఒడిశా ప్రభుత్వం నుంచి సుమారు 697 హెక్టార్ల భూమిని 50 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నట్టు వెల్లడించారు. అలా నాల్కో చైర్మన్ ఇచ్చిన స్టేట్మెంట్ తో గిరిజనులు ఆందోళనలో పడ్డారు. సుప్రీంకోర్టు స్టేటస్‌కో ఉన్న కొటియా పరిధిలో ఈ తవ్వకాలు చట్టబద్ధమేనా? 22 గ్రామాలపై ఎలాంటి ప్రభావం పడనుంది? అటవీ హక్కుల చట్టం, గ్రామసభ అనుమతులు తీసుకున్నారా? లేదా? అవేమీ లేకుండా నాల్కో సంస్థకు ఎలా అనుమతులు ఇచ్చింది? నాల్కో సంస్థ ఎలా త్రవ్వకాల పై ప్రకటిస్తుంది? అన్న అనేక అంశాల పై ఒడిశా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. అయితే మరోసారి దూకుడుగా వెళ్తున్న ఒడిశా ప్రభుత్వ వ్యవహారం పై ఏపి ప్రభుత్వం స్పందించాలని అంటున్నారు ఏపి మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర. ఏపికి చెందిన భూములను ఒడిశా ఎలా అనుమతులు ఇస్తుంది? సుప్రీంకోర్టు స్టేటస్ కో ఉన్నప్పటికీ ఒడిశా ఎలా ఏకపక్షంగా వ్యవహరించి నాల్కో సంస్థకు బాక్సైట్ తవ్వకాలకు అనుమతి ఇస్తారు అని మండిపడుతున్నారు.

# కొత్త ఏడాది కొత్త వ్యూహాలు

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కన్నూమిన్నూ కానరాలేదు. కొత్త విధానాలతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. ఎవరి సలహాయో తెలియదు కాని సోషల్ ఇంజినీరింగ్ పేరుతో ప్రధానమైన కులాలను తమ వైపునకు తిప్పుకోవాలని జగన్ ప్రయత్నించారు. అందుకే అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నామస్మరణలు చేస్తూ మిగిలిన సామాజికవర్గాలను మర్చిపోయారన్నది వైసీపీ నేతలే చేస్తున్న విమర్శ. అందుకే రాష్టరంలోని కొన్ని బలమైన సామాజికవర్గాలు పార్టీకి దూరమయ్యాయని, ఫలితంగానే పదకొండు సీట్లకు పరిమితమయ్యాయని వారు బాహాటంగా చెబుతున్నారు. లబ్ధిదారుల ఎంపికతో పాటు నగదు బదిలీకి కూడా ప్రథమ ప్రాధాన్యం ఇవ్వడం వల్లనే జగన్ పార్టీ మొన్నటి ఎన్నికల్లో విఫలమయిందంటున్నారు?వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక కుల రాజకీయాలను తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నించేసింది. అన్ని కులాలను దగ్గరకు తీసుకోవాలన్న లక్ష్యంతో ప్రధాన సామాజికవర్గాలకు దూరమయింది. ఎన్నికల్లో అన్ని రకాలుగా పార్టీకి ఉపయోగపడిన వారిని మాత్రం పక్కన పెట్టింది. మరొక వైపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నినాదంచేస్తూనే సామాజిక న్యాయం వైపు అడుగులు వేస్తున్నట్లు కనిపించింది. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు మంత్రి పదవులు ఇవ్వడం, నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా అణగారిన వర్గాల్లో ఒక కొత్త ఆశను రేకెత్తించింది. కానీ అసలైన నిర్ణయాధికారం, ఆర్థిక లావాదేవీలు, పార్టీ యంత్రాంగంపై పట్టు మాత్రం రెడ్డి సామాజికవర్గం చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండటంతో వారు కూడా ఎన్నికల నాటికి దూరమయ్యారుఅటు కాకుండా ఇటు కాకుండా అయినట్లయింది వైసీపీ పరిస్థితి. అందుకే ఎక్కువ మంది వైసీపీ నేతలు ఇప్పుడు వాస్తవంలోకి జగన్ వస్తేనే పార్టీని ప్రజలు ఆదరిస్తారంటున్నారు. బీసీ నినాదం ఎంతగా ఎత్తుకున్నా మొన్నటి ఎన్నికల్లో ఫలితం లేకుండా పోయిందని సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. లేకుంటే అదే రకమైన వ్యూహాలతో వెళితే ఈసారి కూడా భంగపాటు తప్పదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఒకవైపు క్యాడర్ లో ఆత్మవిశ్వాసం నింపుతూ మరొకవైపు అన్ని సామాజికవర్గాలను దగ్గరకు తీసుకునే ప్రయత్నం చేయడంతో పాటు రాజకీయాలను వ్యాపారంగా మార్చవద్దని కూడా చాలా మంది జగన్ కు సూచిస్తున్నారు. అలా అయితేనే పార్టీకి భవిష్యత్ ఉంటుందని, లేకుంటే ఉండదన్న హెచ్చరికలు బలంగా వినిపిస్తున్నాయి.




## ఫేక్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రద్దు

-మొదటిపేజీ తరువాయి

అనంతరం సచివాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతులకు, భూయజమానులకు ఉపశమనం కల్గించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశంతో గురువారం ఐదు రకాల భూములను 22ఎ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. మరో నాలుగు రకాల భూములపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశంలో చర్చించి వెనువెంటనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మాజీ, ప్రస్తుత సైనికోద్యోగులకు మరియు స్వాతంత్ర్య సమర యోధులకు, రాజకీయ బాధితులకు కేటాయించిన భూములు, 18.06.1954 కు ముందు అసైన్ చేసిన భూములు, ప్రయివేట్ పట్టా భూములను 22ఎ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అదే విధంగా కొంత భూమి కోసం ఆ సర్వె నెంబర్ లో ఉన్న మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచితే ఆ కొంత భూమిని సబ్ డివిజన్ చేసి దాన్ని మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచి మిగిలిన భూమి నంతా కూడా నిషేధిత జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అయితే షరతులగల పట్టా భూములు, సర్వీసు ఇనామ్ భూములు, గతంలో నిషేధిత జాబితా నుండి తొలగించినప్పటికీ రీ సర్వే సమయంలో మరలా 22ఎలో చేర్చిన చుక్కల భూములు, గతంలో 22ఎ జాబితా నుండి తొలగించని చుక్కల భూములపై వెనువెంటనే గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాన్ని నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అయితే ఐదు రకాల భూములకు సంబంధించి దాదాపు ఎనిమిది రకాల పత్రాల్లో ఏ ఒక్క పత్రమున్నా 22 ఎ జాబితా నుండి తొలగించాలని అన్నారు. భూ కేటాయింపుల కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ లేదా 10(1) రిజిస్టర్, అడంగల్స్, ఎస్ఎఫ్ఎ లాంటి పాత రెవెన్యూ రికార్డులు లేదా ఎసైన్మెంట్ రిజిస్టర్లు లేదా డీఆర్ దస్త్రాలు లేదా రికార్డ్ ఆఫ్ హోల్డింగ్స్ లేదా రిజిస్ట్రేషన్ పత్రాలు లేదా 8ఎ రిజిస్టర్లు లేదా డికెటీ పట్టాల్లో ఏదైనా ఒకటి ఉన్నా 22 ఎ జాబితా నుండి తొలగించాలన్నారు. అధికంగా పత్రాలు కావాలంటూ భూయజమానులను తిప్పుకొవద్దని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఫ్రీ హోల్డ్ భూములపైనా ఇప్పటికే జీవోఎం చాలా సార్లు చర్చించిందని, రెండు నెలల్లో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వం, వైసీపీ నేతలు పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని, వాటిన్నింటిపైనా గత ఏడాదిన్నర కాలం నుండి సమగ్రంగా విచారణ చేయిస్తాన్నామని చెప్పారు. ఈ ఏడాదిలో అప్పుడు భూ అక్రమాలకు పాల్పడిన వారందరు ఫలితం అనుభవిస్తారని అన్నారు. గత ఏడాది నకిలీ మద్య నామ సంవత్సరంగా సాగిందని, నకిలీ మద్యం కేసులో ఉన్న వ్యక్తులంతా జైలు కెళ్లారని, ఈ ఏడాది భూ అక్రమార్కుల వంతు అని అన్నారు. అదే విధంగా రెవెన్యూ వ్యవస్థ పూర్తి స్థాయిలో ప్రజలకు అనుకూలంగా మార్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని, ఈ ఏడాది మరిన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ ఉద్యోగుల పని విధానాన్ని మెరుగుపరిచేందుకు సర్ ప్రైజ్ విజిట్స్ చేస్తామని చెప్పారు. అయితే క్షేత్ర స్థాయి సిబ్బంది కొరత కొంత మేరకు ఉందని, వార్డు సచివాలయాలు, గ్రామ సచివాలయాల్లోని అదనపు ఉద్యోగులను రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు ఒక కమిటీ నియమించినట్లు చెప్పారు. శుక్రవారం నుండి తొమ్మిదో తేదీ వరకు 21 లక్షల 80 వేల కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. తొమ్మిదో తేదీన ఏదోకచోట పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. రిజిస్ట్రేషన్ల శాఖలోనూ చాలా మార్పులు తెస్తున్నామని చెప్పారు. నకిలీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను రద్దు చేసే అధికారం కలెక్టర్లకు ఇస్తున్నట్లు చెప్పారు. డబుల్ రిజిస్ట్రేషన్ను ఏమాత్రం ఉపేక్షించేది లేదన్నారు. అందుకే ఈ ఏడాది భూ నామా సంవత్సరంగా తాను బావిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ ఫిర్యాదులకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిష్కారం చూపిస్తామని, అయితే చాలా అంశాలు రెవెన్యూ పరిధిలో లేనివి వస్తున్నాయని చెప్పారు. ఏఐ, బ్లాక్ చెయిన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వివాదాలను జీరో స్థాయికి తీసుకొచ్చేలా పాలన చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని, అవి దుర్మార్గమైనవని మండిపడ్డారు. గురువారం నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన, కేసీఆర్ వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు అని ప్రపంచ మంతా కీర్తిస్తోంది. అలాంటిది... కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుపోతే ఎంత?" అంటూ ఆనం మండిపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేతృత్వంలో సుపరిపాలన అందిస్తున్నామని, దీన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు నిస్సిగ్గుగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని, కొందరు నాయకులు సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రామరాజ్యం ప్రారంభమైందని అన్నారు. తన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఇంతటి సుపరిపాలన చూడలేదని, కొత్త సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

కేసీఆర్ ఏమన్నారంటే...!

ఇటీవల బీఆర్ఎస్ నేతలతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కేసీఆర్, తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూనే.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా, పెట్టుబడుల ఆకర్షణ కోసం నిర్వహించే సదస్సులు, చేసుకునే అవగాహన ఒప్పందాల (ఎంవోయూ) విషయంలో చంద్రబాబు అనుసరించిన వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు."రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు బిజినెస్ మీట్‌లు పెట్టడం, ఎంవోయూలు చేసుకోవడం సహజం. కానీ, గ్లోబల్ సమ్మిట్ పేరుతో దీనికి అనవసరమైన హైప్ క్రియేట్ చేయడం దేనికి? ఈ హైప్ కల్చర్‌కు ఆద్యుడు చంద్రబాబే కదా?" అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత ఏపీ సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు కుదిరిన ఒప్పందాలపై కేసీఆర్ ఘాటుగా స్పందించారు. "చంద్రబాబు చెప్పిన లెక్కల ప్రకారం చూస్తే, ఈపాటికి ఆంధ్రప్రదేశ్‌కు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలి. కానీ కనీసం రూ.10 వేల కోట్లు కూడా రాలేదు" అని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలోనే విశాఖలో జరిగిన ఓ పారిశ్రామిక సదస్సు గురించి కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబు తొలిసారి సీఎంగా ఉన్నప్పుడు విశాఖలో జరిగిన సదస్సులో ఎంవోయూలపై ఎవరు సంతకాలు పెట్టారో తెలుసా? వంట మనుషులు! స్టార్ హోటళ్లలో పనిచేసే వంటవాళ్లు, సప్లై చేసేవాళ్లతో సంతకాలు పెట్టించారు" అంటూ వ్యాఖ్యానించారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల హామీలు ఇచ్చి, కనీస పెట్టుబడులు కూడా రాబట్టలేకపోయారని విమర్శించారు.

## ఏపీపై కాంగ్రెస్ ఫోకస్

**విజయవాడ**

ఏపీపై కాంగ్రెస్ హై కమాండ్ ఫుల్ ఫోకస్ పెట్టింది. వచ్చే ఎన్నికల నాటికి బలంగా ఉనికి చాటాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఎందుకంటే ఏపీ అసెంబ్లీతో పాటే సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి. ఆ సమయానికి పార్టీ బలం పుంజుకునేలా చేయాలన్నది అధినాయకత్వం ఆలోచన. ముఖ్యంగా ఏపీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రియాంక గాంధీ చూస్తున్నారు. ఆమె నేరుగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు గమనించి మార్పులు చేర్పులు చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా షర్మిలను తొలగించి కొత్త నాయకత్వాన్ని తెరపైకి తెస్తారని తెలుస్తోంది. ప్రముఖంగా ఓ కాపు నేత పేరు వినిపిస్తోంది. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వానికి ఏపీ నుంచి అధిక మద్దతు ఉంది. ఇక్కడ ప్రభావం చూపిస్తే ఎన్డీఏ కు ధీటుగా కాంగ్రెస్ పార్టీని నిలపవచ్చన్నది అధినాయకత్వం ఆలోచన.2024 ఎన్నికలకు ముందు వైఎస్ షర్మిలకు కాంగ్రెస్ రాష్ట్ర బాధ్యతలు అప్పగించారు. కానీ ఆమె వ్యక్తిగత అజెండాతో ముందుకు వెళున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. పైగా ఏపీలో ఎన్డీఏ కూటమి ఉంది. దానికి ధీటుగా వెళ్లాల్సిన షర్మిల జగన్మోహన్ రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకున్నారు. అయితే గతంలో కాంగ్రెస్ పార్టీని జగన్ దెబ్బతీసి ఉన్నందున కాంగ్రెస్ హై కమాండ్ కూడా షర్మిలను ప్రోత్సహించింది. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కూడా జగన్మోహన్ రెడ్డిని షర్మిల టార్గెట్ చేయడం కాంగ్రెస్ హై కమాండ్ కు నచ్చలేదు. అందుకే ఆమె స్థానంలో కొత్త నేతను రంగంలోకి దించనున్నట్లు సమాచారం. అది కూడా భవిష్యత్తు ఆలోచనతోనే ఆ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. షర్మిల ఉంటే జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వైపు చూడరు. భవిష్యత్తులో జగన్ కాంగ్రెస్ పార్టీ వైపు చూసేలా కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీకి అధినాయకులుగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. అందుకే జాతీయస్థాయిలో బలోపేతం చేయాలంటే ఈ ముగ్గురు నేతలు తలో రాష్ట్రాల పర్యవేక్షణ బాధ్యతలు తీసుకోవాలి.

# నూతన సంవత్సర వేళ టీడీపీ కండువా కప్పుకున్న వేల- బాపట్లలో తెలుగుదేశానికి భారీ బలం



**బాపట్ల జనవరి 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బాపట్లలో తెలుగుదేశం పార్టీకి విశేష ఆదరణ లభించింది. బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సమక్షంలో పలువురు ప్రముఖులు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందరరేగా ఉప్పాల వీరాస్వామి, ఉసికాయల శ్రీనివాసరావు, ఈవూరి వెంకట రామయ్య, సూరగాని బుజ్జి, ఉప్పాల సాయిరాం, దామర్ల స్వాములు అధికారికంగా టీడీపీలో చేరారు. నూతన సంవత్సర వేళ టీడీపీ కండువా కప్పుకోవడం బాపట్ల రాజకీయ వాతావరణంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కండువా కప్పి ఆహ్వానిస్తూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. బాపట్ల అభివ ృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరితో కలిసి ప్రజాసేవలో ముందుకు సాగుతాం అని తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అభివ ృద్ధి ద ృక్పథంతో ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి క ృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, నూతన సంవత్సరం వేళ తెలుగుదేశం పార్టీలో చేరిన వారిని ఘనంగా అభినందించారు. బాపట్లలో టీడీపీకి లభిస్తున్న ఈ ఆదరణ రానున్న రాజకీయ సమీ కరణాల్లో కీలకంగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి డా.జమాల్ ఖాన్ ఆర్థిక సాయం



**కూనవరం,జనవరి 01 (ప్రజాజ్యోతి):** కూనవరం శివాలయం వీధిలో నివాసం ఉంటున్న వేములపల్లి రామారావు ఇంట్లో ఇటీవల అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఇంట్లో ఎవరు లేని సమయంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో ఇంటి సామాన్లు ఏవీ రక్షించుకోలేని పరిస్థితి ఏర్పడింది. కట్టుబట్టలతో నిరాశ్రయులైన వేములపల్లి రామారావు కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలిసిన వెంటనే జెకెసిటీ చైర్మన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, చింతూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ హుటాహుటిన కూనవరం చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యం, రూ. 5 వేలు నగదు అందజేశారు. అలాగే, ఇంటి నిర్మాణానికి అవసరమైన రేకులు, పైపులు అందిస్తానని హామీ ఇచ్చారు. "ఎక్కడ ఆపద ఉంటే అక్కడ నేనున్నాను" అంటూ ముందుకు వచ్చే డా. జమాల్ ఖాన్ సేవాభావాన్ని మండల ప్రజలు కొనియాడారు. ఆయన ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వరరావు, జెకెసిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాకునూరు కృష్ణార్జునరావుకు "ఉత్తమ కవితావిజేత" పురస్కారం




**కూనవరం,జనవరి 01 (ప్రజాజ్యోతి):** ప్రపంచం లోనే అతిపెద్ద సాహిత్య సంస్థగా పేరొందిన "శ్రీ శ్రీ కళావేదిక" ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థా యి చిత్ర కవితా పోటీల్లో పోలవరం (రంపచోడ వరం) జిల్లా కూనవరం మండలం చూచిరేవుల గూడెం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, స్వామి వివేకానంద స్కూల్ ప్రిన్సిపల్, క ృషా?ర్జున ఫౌండేషన్ వ్యవస్థాపకులు, జాతీయ మహానంది పురస్కార గ్రహీత కాకునూరు క ృషా?ర్జునరావు టాప్--20 విజేతగా నిలిచి "ఉత్తమ కవితావిజేత" పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా ఉన్న అనేక మంది తెలుగు కవులు పాల్గొనగా, తన స ృజనాత్మక ప్రతిభతో క ృషా? ర్జున రావు విశేష గుర్తింపు పొందారు. శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరిభూషణం ఆయనకు "ఉత్తమ కవితావిజేత" పురస్కారాన్ని అందజేశారు. గత 13 సంవత్సరాలుగా పేదవ ృద్ధులకు, గోదావరి వరద బాధితులకు, అగ్నిప్రమాద బాధితులకు, ఆపదలో ఉన్న వారికి, పేద విద్యార్థులకు నిరంతరం ఆర్థిక సహాయం చేస్తూ సామాజిక సేవల్లో ముందుండే క ృషార్జునరావు, సేవా రంగంతో పాటు సాహితీ రంగంలోనూ తన ప్రతిభను చాటుకుంటున్నారు. ఈ ఘనత సాధించిన సందరరేగా పలువురు విద్యావేత్తలు, సాహితీవేత్తలు, సామాజిక కార్యకర్తలు కాకునూరు క ృషా?ర్జునరావును అభినందనలు తెలియజేశారు.

# మెట్టానివాసంలో..వైకాపా శ్రేణుల్లో జోష్.




## కేక్ కటింగ్ కు తరలివచ్చిన నాయకులు ,కార్యకర్తలు.

## ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధం.

## నూతన సంవత్సర వేడుకల్లో సందడే సందడి.

**ముత్తుకూరు జనవరి 1( ప్రజా జ్యోతి)** మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మెట్టా విషువర్ధన్ రెడ్డి నివాస గ ృహం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొన్నది. చూసేవాళ్ళకి అధికారమా లేక ప్రతిపక్షమా అనేది చర్చకు దారితీసింది. తాళ్లపూడి కేంద్రంగా ఆయన నివాసం నందు నూతన సంవత్సర వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాలు సర్పంచులు ఎంపిటిసి సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం 9 గంటల నుంచి సందడి వాతావరణం నెలకొన్నది. మధ్యాహ్నం రెండు గంటల వరకు నూతన సంవత్సర వేడుకలు జరిగినాయి. మండల ప్రజా పరిషత్ పాలకవర్గం, గ్రామీణ ప్రాంత సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజల మధ్య ఈ నివాసం నందు పార్టీ అధ్యక్షుడు మెట్టావిషు?వర్ధన్ రెడ్డి కేకు కటింగ్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ జై జగనన్న అంటూ నినాదాలు మధ్య కేక్ కటింగ్ జరిగింది. ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, సర్పంచులు ఆలపాక శ్రీనివాసులు, ప్రతాప్, దువ్వూరు హారిక రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జమీల్ , మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ (అగ్ని) యువజన విభాగం హాజరు కావడం జరిగింది. కేక్ కటింగ్ చేసి పార్టీ అధ్యక్షులు అక్కడున్న వారందరికీ తినిపించారు. అనంతరం మాజీ జెడ్పిటిసి నెల్లూరు శివప్రసాద్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వ పరిపాలనలోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , నాయకులపై వేధింపులు ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ఇదే కొనసాగుతుందని మాజీ జడ్పిటిసి విమ ర్శించారు. ప్రజలకు మంచి చేసేందుకు అధికారం ఇచ్చారు తప్పు చెడు కోసం కాదు అన్నారు. అక్రమ కేసులు ఎదు ర్కొంటామని ఆయన అన్నారు. పంటపాలెం సర్పంచ్ ఆల పాక శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే మండలంలో అన్ని స్థానాలు గెలిచి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# అనంతపురం జిల్లా పామిడి పట్టణం నడి ఒడ్డున అయ్యప్ప స్వామి పడిపూజ జరగడం జరిగినది





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** అనంతపురం జిల్లా పామిడి పట్టణం లో వెలసిన శ్రీ భోగేశ్వర టెంపుల్ అలాగే ఏటి బొడ్డున వెలసిన సాయిబాబా టెంపుల్ దగ్గర ఈరోజు అయ్యప్ప స్వాముల పడిపూజ జరగడం జరిగినది అలాగే అయ్యప్ప స్వామి పడి పూజలో భక్తాదులందరూ శివ స్వాములు అయ్యప్ప స్వాములు కలిసి ఎంతో ఆరాధ్య దైవంతో దైవ సంకల్పంతో ఘనంగా పడిపూజ జరిపించడం జరిగినది అలాగే వచ్చిన భక్తులకు అన్నదానం జరగడం పెద్ద ఎత్తున విశేషం అలాగే పడిపూజ అయిపోయిన తర్వాత తీర్థ ప్రసాదాలు . తీసుకోవడం జరిగినది. పెద్ద ఎత్తున జనాలు రావడం జరిగినది. అలాగే విశేషమేమిటంటే పామిడి మండలంలో పక్కన పల్లెటూరులో అందరూ ఊరువాడ అంత కలిసి పెద్ద ఎత్తున పడిపూజ నిర్వహించడం ఇది ఒక పెద్ద విశేషం అలాగే జనాలు అంతా కలిసి తీర్థ ప్రసాదాలతో పాల్గొనడం జరిగినది...

# పేమ్మక చెన్నకేశవరెడ్డి అన్నకి జన్మదిన శుభాకాంక్షలు




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** అనంతపురంజిల్లా వైఎస్ఆర్సిపి, ఆర్గనైజేషన్ సెక్రటరీ, పామిడి చెన్నకేశవరెడ్డి అన్న బర్త్ డే సందరరేగా, ఈరోజు సాయంత్రం,5,గంటలకు పామిడి చెన్నకేశవరెడ్డి అన్న షాపు దగ్గర, కేక్ కటింగ్, భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది, పామిడి మండలం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు , పామిడి ప్రజలు,ప్రతి ఒక్కరూ ఈరోజు సాయంత్రం 5 గంటలకు చెన్నకేశవరెడ్డి అన్న షాపు దగ్గరికి చేరుకోవాల్సిందిగా కోరుతున్నాము,, ఇట్లు, వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి

# కాట్రేనికోన మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా బి రాజేశ్వరరావు



**ప్రజా జ్యోతి రిపోర్టర్ జనవరి :1 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా ముమ్మి డివరం నియోజకవర్గం కాట్రేనికోన కాట్రేనికోన మండల ప్రజా పరిషత్ అభివ ృద్ధి అధికా రిగా బి రాజేశ్వరరావు గురువారం భాద్యతలు స్వకరించారు గత ఏడాది మండల అభివ ృద్ధి అధికారిగా పనిచేసి పదవి వివరణ పొందిన చలం నుండి పూర్తిస్థాయి మండల అభివ ృద్ధి అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. అభివ ృద్ధి అధికారి నాగేశ్వరరావు మాట్లా డుతూ మండలంపై పూర్తిస్థాయి పట్టు సాధించి అభివ ృద్ధికి క ృషి చేస్తారని మీడియాకు తెలిపారు

# నేటి నుంచి రెవిన్యూ గ్రామ సభలు

## రి సర్వే పూర్తియిన గ్రామాల్లో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ - తహసీల్దార్ సంజీవ రెడ్డి



**దువ్వూరు,జనవరి 01(ప్రజా జ్యోతి) :** దువ్వూరు మండలంలో నేటి నుంచి సర్వే చేసిన భూముల పాసు పుస్తకాలు గ్రామసభల ద్వారా పంపిణీ చేసే కార్యక్రమం చేపడుతున్నట్లు దువ్వూరు తహసీల్దార్ సంజీవ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఆ గ్రామ సభలకు హాజరై తమ భూముల పాస్ పుస్తకాలను తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ గ్రామ సభలు జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పాసు పుస్తకాలు పంపిణీ చేయన్నట్లు తహసీల్దార్ తెలిపారు. జనవరి 2,3 తేదీల్లో గుడిపాడు గ్రామంలో గ్రామసభ నిర్వహించి 1,076 మంది రైతులకు పుస్తకాలు పంపిణీ చేస్తారు. జనవరి 5, అన్నవు శాస్త్రపల్లెలో 435 పుస్తకాలు,జనవరి 6, గొల్లపల్లె లో 349 పుస్తకాలు. జనవరి 7,చల్లబసాయపల్లె, మనేరాం పల్లె,రాజుపాలెం రెవెన్యూ గ్రామాలకు కలిపి 556 పుస్తకాలు. జనవరి 8, మరో గ్రామంలో 518 పుస్తకాలు. జనవరి 9, రామచంద్రాపురం రెవెన్యూ పొలానికి సంబంధించి 128 పుస్తకాలను రైతులకు అందజేయనున్నారు. సంబంధిత గ్రామాల రైతులు ఆయా తేదీలలో అందుబాటులో వుండి పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకోవాలని తహసీల్దార్ కోరారు.

## దువ్వూరు మండల,పట్టణ అధ్యక్షులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన...తెలుగు తమ్ముళ్లు





**దువ్వూరు,జనవరి 01(ప్రజా జ్యోతి)** దువ్వూరు మండల తెదేపా అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణా రెడ్డి, దువ్వూరు పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబుల వారి స్వగృహంలో గురువారం మండలంలోని వివిధ తెదేపా నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలందురు కలిసి పుష్ప గుచ్చాలు,స్వీట్స్ అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## గుంతకల్లు పట్టణంలో ప్రముఖ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మరియు న్యాయవాది, డా.బిఎస్ కృష్ణారెడ్డి











**గుంతకల్లు జనవరి 1 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి మంజుల ని మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృషా?రెడ్డి, న్యాయవాది ఆర్ బడే సాబ్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చేయడం జరిగింది. అలాగే గుంతకల్లు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డి.ఎస్.పి శ్రీనివాస్ నిమున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృషా?రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయ డం జరిగింది. నూతన సంవత్సర సందరరేగా పట్టణంలో ఉన్న ఉన్నత అధికారులనటువంటి మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ మనోహర్ ని, తదితర అధికారులు డి ఎస్ కృషారెడ్డి కలిసి శాల్వా బొకేతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఆర్ బడే సాబ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం నూతన ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఆశీర్వాదం



**కూనవరం,జనవరి 01 (ప్రజాజ్యోతి)** :కూనవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శ్రీ ఎస్. ఆశీర్వాదం బాధ్యతలు స్వీకరించారు.ఏలూరు జిల్లా నుండి బదిలీపై పోలవరం (రంపచోడవరం)జిల్లా, కూనవరం మండలానికి నియమితులైన ఆయన గురువారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.మండల అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని శ్రీ ఎస్.ఆశీర్వాదం తెలిపారు.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ



**గుంతకల్లు జనవరి 1 (ప్రజా జ్యోతి):** ఆంగ్ల నూతన సంవత్సరం సందరరేగా గుంతకల్లు మండలంలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు. మంత్రిని పూర?కుంభంతో ఆలయ ఈఓ మేడేపల్లి విజయరాజు, అనువంశిక ధర్మకర్త కె.సుగుణమ్మ,వేద పండితులు,అర్చకులు ఘన స్వాగతం పలికారు ఆశీర్వాద చనము అనంతరం శ్రీ స్వామివారి శేష వస్త్రాము, చిత్రపటం,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదలింగేశ్వర బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైకాపా నాయకులు, కార్యకర్తలు



**గుంతకల్లు జనవరి 1 (ప్రజా జ్యోతి):** నూతన సంవత్సరం సందరరేగా గుంతకల్లు పట్టణము నందు మాజీ ఎమ్మెల్యే గాదిలింగప్ప కుమారుడు వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) కి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ వార్డ్ కౌన్సిలర్లు, సర్పంచులు, జడ్పిటిసి లు, ఎంపీటీసీ లు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# రెండుకోట్లు రూపాయల నిధులు ఖర్చుతో అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకుపోయిన టోకురు గ్రామపంచాయతీ.

### విశేష ప్రజామనలను పొందిన గ్రామపంచాయతీ సర్పంచ్ కిల్లో మోసియా. (సి.పి.ఎం. పార్టీ)

### గిరిజన ప్రాంత చరిత్రలో కనివిని ఎరగని రీతిలో ఏమండలాల్లో ఏ పంచాయతీలలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు అనంతగిరి మండలం. టోకూరుపంచాయితీలో జరగడం చూసి ప్రజా ప్రతినిధులు. ప్రజలు అధికారులుచూసిఆశ్చర్యపోతున్నారు.తోకూరుగ్రామపంచాయతీ పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి. ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారో చూద్దాం.







**అనంతగిరి మండలం జనవరి1. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం తోకూరుగ్రామపంచాయతీ పరిధిలో సుమారు 22. గ్రామాలు ఉన్నాయి.ఏ.ఏగ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి నిర్మాణపు కార్యక్రమాలుచేపట్టారో వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. తోకూరు గ్రామంలో 12 లక్షల 50 వేల రూపాయలను నిధులతో డ్రైనేజీ పనులు నిర్మాణం. 60. లక్షల రూపాయలతో సీ.సీ రోడ్లు నిర్మాణం. 4. లక్షల రూపాయలతో ఇంటి ఇంటికి కొళాయిలు ఏర్పాటు. జాకర గ్రామంలో 3.లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం. కుమ్మరివలస గ్రామంలో 3.లక్షల ఇరవై వేల రూపాయలతో ఇంటింటికి కుళాయిలు. 12. లక్షలతో స్మశాన వాటికఏర్పాటు. కొత్తవలస గ్రామంలో 12.లక్షలతో కుళాయిలు. నాలుగు లక్షల రూపాయలతో సీ.సీ రోడ్లు ఏర్పాటు. 13.లక్షలతో కుళాయిలు.3.లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు. బగుమారవలస గ్రామంలో 6. లక్షల రూపాయలతో డ్రైనేజీలు3లక్షల 30.వేలతో ఇంటింటి కుళాయిలు. 1.లక్ష రూపాయలతో రచ్చబండ నిర్మాణం.
సీసాగూడ గ్రామంలో 4.లక్షల రూపాయలతో సీ.సీ డ్రైనేజీలు. ములియాగూడ గ్రామంలో 18. లక్షలతో కుళాయిలు. లక్ష రూపాయలతో రచ్చబండ నిర్మాణం. బోడగూడ గ్రామంలో 13.లక్షల రూపాయలతో కుళాయిలు 2.లక్షల రూపాయలతో రచ్చబండ. రాయవలస లో 2. లక్షలతో కొళాయిలు. 2.లక్షల 90.వేల రూపాయలతో రచ్చబండ. చిట్టెంపాడు. నందన పురం గ్రామాలలో 12.లక్షల రూపాయలతో కొళాయిలు. కొత్తవలసలో 2.లక్షల 50.వేల తో కుళాయిలు. ఎగువ కంబవలస. దిగువకంబ వలస గ్రామాలలో 13. లక్షలతో ఇంటింటి కొళాయిలు. పెంపుడువలస గ్రామంలో 1.లక్ష 30వేల రూపాయలతో రచ్చబండ నిర్మాణం. పెంతిలిగూడ. సిసగుడ. రాయవలస. బలియాగుడా. జాకర వలస గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంభించవలసి ఉంది. ఈ విధంగా గ్రామపంచాయతీ నిధులు వివిధ పథకాల కింద మంజూరు అయిన నిధులు సుమారు రెండు కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేసి గ్రామపంచాయతీ సర్పంచ్ కు ఉన్న అధికారాలు ఉపయోగించి నాలుగు సంవత్సరాల ఏడు మాసాల కాలంలో ఎటువంటి అవినీతి మరక అంటని సర్పంచ్ గా మోసి యాగుర్తింపుపొందారు. ఈ సందరరేగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం నాడు అనంతగిరిలో ప్రజా జ్యోతి దినపత్రికకు వివరాలుఅందించి. మాట్లాడుతూ ప్రజలు అధికారుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని. సర్పంచ్ మోసియా అన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

### వై వి ఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైకాపా నాయకులు



**గుంతకల్లు జనవరి 1 (ప్రజా జ్యోతి):** ఈ కొత్త సంవత్సరం గుంతకల్లు నియోజకవర్గం ప్రజల అందరి జీవితాల్లో విజయాలు,సంతోషాలు తీసుకురావాలని కొనియాడు తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆకాంక్షిస్తూ నూతన సంవత్సరం శుభ సందరరేగా మాజీ ఎమ్మెల్యే వై వెంకటరామి రెడ్డి తెలిపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు వేడుకల్లో భాగంగా గురువారం మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గం పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షులు మౌలా, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎంఎం రెహ్మాన్,పట్టణ ఉపాధ్యక్షులు దాదా ఖలంధర్, ఏఎంపి ఫ్రూట్స్ మైను, మండల ఉపాధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ అబ్దుల్, మరియు, దాదా తల్వార్, ఎంఎం భాష , పంపు భాష, బిర్యాని షాష, దాదు, నాయకులు మాజీ ఎమ్మెల్యే కి మరియు వైస్ చైర్పర్సన్ నైరుతి రెడ్డి కి మరియు యువ నాయకులు మంజునాథ్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలియజేశారు.

## శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామిని దర్శించుకున్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ

### మంత్రికి ఘన స్వాగతం పలికిన ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ,ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ



**గుంతకల్లు జనవరి 1 (ప్రజా జ్యోతి):** నూతన సంవత్సరం సందరరేగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామిని రాతి దేవస్థానాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ సందర్శించారు, ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ,ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ మంత్రి పయ్యావుల కేశవ కు ఘన స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మీనారాయణ స్వామి, అమ్మవార్లకు మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి పయ్యావుల కేశవకు ఆలయ వ్యవస్థాపకులు శకుంతలమ్మ,ధర్మకర్త రామ్ చరణ్ తేజ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి చిత్రపటాన్ని బహుక రించి ఘనంగా సన్మానించారు. అనంతరం సబ్ రిజిస్టర్ సమీర్, డిప్యూటీ తాసిల్దార్ నారాయణస్వామి, డిప్యూటీ తాసిల్దార్ రాజ్ కుమార్, దేవస్థానం సందర్శించి స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వారు ఆలయ ప్రాంగణంలో చిన్న ఆలయాల సందర్శించి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందరరేగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్యాన్న ప్రసాద వితర ణ ఆలయ ధర్మకర్తతలారి తేజ మాట్లాడుతూ1061 రోజు జరుగుతుందని తెలపడానికి సంతోషిస్తూ ఆలయ నిర్మాణం నుండి ఈరోజు వరకు ప్రత్యేక రుచికరమైన వంటలతో వంద లాది మందికి నిత్య అన్న ప్రసా దం అందించడం జరుగుతుందని,అన్నం పరబ్రహ్మ స్వరూపం అలాగే ప్రతి ఒక్క భక్తాదులు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి అన్న దాన ఆశ్రమంలో భాగస్వాము లు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది దేవస్థానం కమిటీ సభ్యులు అన్నదాన సేవకులు ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ, ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ ఆంగ్ల నూతన సంవత్సరం సందరరేగా ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తాదులు లక్ష్మీనారాయణ స్వామిని దర్శించి అనంతరం తీర్థప్రసాద లు స్వీకరించారు.

## పరిపాలన సౌలభ్యం కోసం... పోలవరం కొత్త జిల్లా ఏర్పాటు...


### రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా!

### తహశీల్దార్ సరస్వతీ!




**వి.ఆర్.పురం జనవరి1(ప్రజాజ్యోతి)**పరిపాలన సౌలభ్యంకోసం కొత్తజిల్లా ఏర్పాటు జిల్లా కలెక్టర్ ఆదేశాలు,పైఅధికారుల పర్యవేక్షణలో వరరామచంద్రాపురం,మండలకేంద్రంలో,నూతన సంవత్సరం కొత్త జిల్లా ప్రగతికి,పోలవరం జిల్లా ఏర్పాటు చేశారని పైఅధికారులు సూచనలు పాటిస్తూ!నవ్యనూతనంగారిబ్బన్ కట్ చేసి స్వీట్స్ పంచామని,కొత్త సంవత్సరం,కొత్త!కొత్తగా,విధులు పాటించాలని,ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని, తహశీల్దార్ కార్యాలయం,ప్రారంభోత్సవంలో,తహసీల్దార్ సరస్వతీ,స్పష్టం చేశారు.గురువారం ఈసందరరేగా తహశీల్దార్ సరస్వతీ,మాట్లాడుతూ పాడేరు సూదుర ప్రాంతంలో ఉన్నందున ఉద్యోగులకు ప్రజలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రహదారి సౌకర్యాలు,ఘాటీ రోడ్డు,గంటల,గంటల,ప్రయాణం, ప్రయాసతో కూడిన సమస్యలు, వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని,పైఅధికారుల నిర?యాలు తీసుకోవడం,తెలిసిందేనని వివరంగా చెప్పారు.తహసీల్దార్ కార్యాలయాలకు ఏదైనా సమస్య కోసం వచ్చే ప్రతీ ఒక్కరి అవసరాలు గుర్తించి తక్షణమే పరిష్కరించే దిశగా అడుగులు పడాలని సూచించారు.2026 లోకి అడుగు పెడుతున్నాం.మనం అందించే సేవలు కంటి తుడుపుగా కాకుండా పరిస్కారం దిశగా ఉండాలని అన్నారు.అల్లూరి జిల్లా వెళ్లాలంటే ఇబ్బందులు గ్రహించి ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా,కొత్త జిల్లా ఏర్పాటు జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వంతీసుకున్న నిర?యానికి సుపరిపాలన అంటే ఏవిధంగా ఉంటుందో క్రమశిక్షణగా ఉండాలని,విధుల్లో అలసత్వం వహిస్తే ఊరుకోమని చెప్పారు.సమయ పాలనలో అందరూ సహాకరించాలని విజ్ఞప్తి చేశారు.రంపచోడవరం యువజన శిక్షణాకేంద్రంలో(వై.టి.సి)లో నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభమైందని వివరించారు. పోలవరం జిల్లా స్వరూపం.ఇలా ఉందని తెలిపారు.జిల్లా పేరు పోలవరం.జిల్లా కేంద్రం “రంపచోడవరం.రెవిన్యూ డివిజన్లు,రంపచోడవరం,చింతూరు,మండలాలు 12(గుర్తేడుతో కలిపి)అసెంబ్లీ నియోజకవర్గం1(రంపచోడవరం)పంచాయతీలు 186,గ్రామాలు 827,జనాభా3,49,799,..పురుషులు1,70,465,..మహిళలు1,32,638,ఇలా పోలవరం జిల్లా స్వరూపం మని తహశీల్దార్ సరస్వతీ స్పష్టం చేశారు.ఈప్రారంభ కార్యక్రమంలో కార్యాలయం,సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## కొత్త జిల్లా ఏర్పాటుతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలువుకున్న!..వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది



**వి.ఆర్.పురం,జనవరి1(ప్రజాజ్యోతి)**కొత్త జిల్లాఏర్పాటుతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలువుకున్నామని రేఖపల్లి,పి.హెచ్.సి,డాక్టర్ నీలు ఫర్,స్పష్టం చేశారు.గురువారం, కొత్తగా జిల్లా ఏర్పాటు, పోలవరం జిల్లా,రంపచోడవరం, కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం హెల్త్ డిపార్ట్మెంట్ సంతోషంగా ఉందన్నారు.దురాభారం తగ్గి జిల్లా కేంద్రం దగ్గరగా ఉందని,చెప్పారు. అధికారుల నిర?యం,ప్రభుత్వ ఆదేశాలు తుఛాతప్పకుండా పాటిస్తామన్నారు.ఈ కేక్ కటింగ్ కార్యక్రమంలో రేఖపల్లి,పి.హెచ్.సి,స్టాఫ్,ఫీల్డ్ స్టాఫ్,తదితరులు హాజరయ్యారు.

## అనంతపురం జిల్లా పామిడి పట్టణం నడి ఒడ్డున అయ్యప్ప స్వామి పడిపూజ జరగడం జరిగినది



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** అనంతపురం జిల్లా పామిడి పట్టణం లో వెలసిన శ్రీ భోగేశ్వర టెంపుల్ అలాగే ఏటి బొడ్డున వెలసిన సాయిబాబా టెంపుల్ దగ్గర ఈరోజు అయ్యప్ప స్వాముల పడిపూజ జరగడం జరిగినది అలాగే అయ్యప్ప స్వామి పడి పూజలో భక్తాదులందరూ శివ స్వాములు అయ్యప్ప స్వాములు కలిసి ఎంతో ఆరాధ్య దైవంతో దైవ సంకల్పంతో ఘనంగా పడిపూజ జరిపించడం జరిగినది అలాగే వచ్చిన భక్తులకు అన్నదానం జరగడం పెద్ద ఎత్తున విశేషం అలాగే పడిపూజ అయిపోయిన తర్వాత తీర్థ ప్రసాదాలు . తీసుకోవడం జరిగినది. పెద్ద ఎత్తున జనాలు రావడం జరిగినది. అలాగే విశేషమేమిటంటే పామిడి మండలంలో పక్కన పల్లెటూరులో అందరూ ఊరువాడ అంత కలిసి పెద్ద ఎత్తున పడిపూజ నిర్వహించడం ఇది ఒక పెద్ద విశేషం అలాగే జనాలు అంతా కలిసి తీర్థ ప్రసాదాలతో పాల్గొనడం జరిగినది...

## రైతులకు అన్నివేళల్లో అందుబాటులో ఉంటాను.

సాగునీటి సంఘం అధ్యక్షుడు విషవర్ధన్ రావు శర్మ.



**ముత్తుకూరు, జనవరి 1 (ప్రజా జ్యోతి)** రైతులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటామని బ్రహ్మ దేవి సాగునీటి సంఘం వినియోగదారుల అధ్యక్షుడు విష?వర్ధన్ రావు శర్మ అన్నారు. గురువారం ఈ పంచాయతీ పరిధిలోని గురవయ్య సాల గ్రామస్తులు ఆయన ను ఘనంగా సన్మానించారు. గ్రామస్తులు జయరామయ్య, శంకరయ్య, ఏడుకొండలు, రత్నయ్య లు కలసి కేక్ కటింగ్ చేయించి సాలువ కప్పి సన్మానించారు. అనంతరం సాగునీటి సంఘం అధ్యక్షుడు మాట్లాడారు. నూతన సంవత్సరంలో రైతన్నకి మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వి.ఆర్.పురంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రతి ఇంటిముందుర నూతన సంవత్సర స్వాగత ముగ్గులు



**వి.ఆర్.పురం,జనవరి1(ప్రజాజ్యోతి)**వరరామచంద్రాపురం మండల కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలుఅత్యంత ఘనంగా తెలుగుదనం ఉట్టిపడేలా నిర్వహించుకున్నారు. ఉదయం నుండే దేవాలయాలకు వెళ్లిపూజలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు ప్రతిఇంటి ముందు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వివిధరంగులతో ముగ్గులు వేశారు,రంగవల్లులు, అద్దారు. నూతన సంవత్సర కేక్ కట్చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. ఈ నూతన సంవత్సరం పాడిపంటలతో,వ్యాపారాభివ ృద్ధితో కుటుంబాల్లో నూతన ఉత్సాహంతో వెల్లివిరియాలని,ప్రజలజీవితాల్లో సుఖశాంతులు కలగాలని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రత్యేక పూజలుఅభిషేకాలు వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆలయాలు,భజనలతో ఊరేగింపు చేశారు. గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదములు స్వీకరించి,అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరికొకరు తెలియజేసుకున్నారు. ప్రభుత్వం కార్యాలయాల్లో హడావుడి కనిపించింది.

## ఎమ్మెల్యే బాలరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వేలేరుపాడు జనసేన నాయకులు



**వేలేరుపాడు:01 జనవరివేలేరుపాడు:ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్):** బుర్రింకలపాడు లోని పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర 2026 వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి,ఈ యొక్క కార్యక్రమానికి వేలేరుపాడు జనసేన మండల ప్రధాన కార్యదర్శి మేచినేని, సంజయ్ ఆధ్వర్యంలో జనసేన మండల కమిటీ నాయకులు కలిసి ఆయనకు పుష్ప గుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి, బాలరాజు మాట్లాడుతూ రానున్న సంవత్సరంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత అభివ ృద్ధి దిశగా పనిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అన్వేష్, అల్లి, మహేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

– జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్, ఐఏఎస్




**బాపట్ల జనవరి 01 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బాపట్ల జిల్లా ప్రజలందరికీ, ప్రభుత్వ అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 2026 సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. నూతన సంవత్సర సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ బంగ్లాలో 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు, మీడియా ప్రతినిధులు పాల్గొని జిల్లా కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సహకారంతో జిల్లాలో అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో వేద పండితులు కలెక్టర్ దంపతులకు మంత్రోచ్చారణలతో ఆశీర్వచనాలు నిర్వహించారు. కలెక్టర్‌ను కలిసిన పలువురు విద్యార్థుల విద్యాభివ ృద్ధికి ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర విద్యా సామగ్రిని అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల సంఘం, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం, యుటీఎఫ్ తదితర సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్లు, డైరీలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ జి. గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జున రావు, ఆర్డీవో గ్లోరియా మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


## జనవరి 4న విశాఖపట్నంలో జరిగే సిఐటియు బహిరంగ సభను జయప్రదం చేయండి

: సి ఐ టీ యూ పిలుపు



**డోన్ ప్రజా జ్యోతి :** భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కార్మిక వర్గం ఎన్నడూ లేనంతగా నేడు తీవ్రమైన కష్టాలు ఎదుర్కొంటున్నదని కావున కార్మికులు,ప్రజలు జనవరి 4న చలో విశాఖ తరలి వచ్చి సిఐటియు అఖిల భారత మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.మాణిక్యం శెట్టి,టి.శివరాం పిలుపునిచ్చారు. ముందుగా నూతన సంవత్సరం సందర్భంగా గురువారం ఉదయం స్థానిక కొండపేటలోని సిఐటియు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ప్రముఖ న్యాయవాది నాగభూషణం రెడ్డి గారిని, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్ తో కార్మిక సమస్యలపై చర్చించారు. సాయంత్రం పాత బస్టాండ్ ప్రాంతంలో మహాసభల కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ నాయకులు జి.కొండయ్య, మండల కన్వీనర్ ఏవి. భాస్కర్ రెడ్డి,కో కన్వీనర్ బి.నాగమద్దయ్య,పట్టణ కోశాధికారి యు.శ్రీనివాసులు, రామచంద్రుడు పాల్గొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పోరేట్లకు కొమ్ము కాసి కార్మిక ఉద్యమాలను అణచివేస్తున్నాయని కార్మికులకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని ఒక వైపు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే జీతాలు మాత్రం పాతాలంలో ఉంటున్నాయని మరో వైపు అదాని అంబానీ వంటి కార్పొరేట్ ల ఆస్తులు మాత్రం వందల రెట్లు పెరుగుతుంటే దేశంలో అసమానతలు పేదరికం నిరుద్యోగం ఎన్నడూ లేనంత స్థాయికి దిగజారిన పరిస్థితులు దాపురించాయని వారు అన్నారు. 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిల భారత 18వ మహా సభలు భారత దేశంలోని సంపద స ృష్టికర్తలు అయిన అసంఘటిత, సంఘటిత, స్కీమ్, కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సి ంగ్ తదితర రంగాలలో పని చేస్తున్న కోట్లాదిమంది కార్మిక వ ర్గం సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమానికి దిశా నిర్దేశం చేయనున్నదని అంతే కాక కార్పోరేట్ విధానాలకు ప్రత్యా మ్నాయాలను రూపొందించబోత ున్నదని కార్మిక వర్గం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడు కునేందుకు లేబర్ కోడ్స్ రద్దు అయేంతవరకు పోరాడనున్నదని కార్మిక వర్గ అనుకూలమైన విధానాలను అమలు చేయిం చడానికి పాలకవర్గంపై ఒత్తిడి పెంచడం కోసం సమర శంఖా రావం పూరించనున్నదని అఖిల భారత మహాసభలలో చర్చిం చి రూపొందించిన కర్తవ్యాలను జనవరి 4న జరిగే బహిరంగ సభ వేదిక ద్వారా దేశవ్యాప్తంగా కార్మిక వర్గానికి పిలుపు ఇవ్వనున్నదని ఇంతటి ప్రాధాన్యత కలిగిన మహాసభలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ పట్టణం వేదికగా మారడం రాష్ట్ర కార్మిక వర్గానికి గర్వకారణమని వారు అన్నారు. కేంద్ర రాష్ట ప్రభుత్వాల వైఖరి కార్మికులకు జీతాలు పెంచం... జీవితాంతం పనిచేసినా పర్మినెంట్ చేయం... విశాఖ స్టీల్ ప్లాంట్ సహా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తాం... లేదా మూసేస్తాం... పెన్షన్ నామమాత్రం చేస్తాం... కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను లేబర్ కోడ్స్ పేరుతో నిర్వీర్యం చేస్తాం... సంఘాలు పెట్టనివ్వం... సమ్మెలు చేయనివ్వం... అన్నట్లుగా ఉన్నదని గ్రామీణ వ్యవసాయ కార్మికులకు తిండి పెట్టే ఉపాధి హామీ చట్టాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసి ఉపాధి కూలీల పొట్ట కొడుతున్నదని కార్మిక కర్షక ఐక్యత తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను త్రిప్పి కొట్టడమే అఖిల భారత మహాసభల ప్రధాన లక్ష్యం అని అందుకే పెద్ద ఎత్తున తరలివచ్చి జనవరి 4న జరిగే కార్మిక మహా ప్రదర్శనబహిరంగ సభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## గార్మెంట్ పరిశ్రమలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న పెరుమాళ్ళ జీవానంద రెడ్డి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** ఘనంగా వ్యాలీ గ్రీన్ రెండవ వార్షికోత్సవాన్ని నిర్వహించిన టీం వ్యాలీ... ముఖ్య అతిథులుగా విచ్చేసిన పెరుమాళ్ళ జీవానంద రెడ్డి పెరుమళ్ళ మమతారెడ్డి ....వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో నూతన సంవత్సర వేడుకలు... అంబరాన్నంటిన సంబరాలు అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం గజరాంపల్లి గ్రామంలో మహిళల అభివ ృద్ధి కోసం మహిళలకు చేయూతనందించాలని ఏర్పాటు చేసిన వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ రెండవ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురువారం వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత్రి పెరుమాళ్ళ మమతారెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ పి జె ఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి పెరుమల మహానంద రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పించాలని ద ృఢ సంకల్పంతో వ్యాలీ గ్రీన్ పరిశ్రమను నిర్మించామన్నారు. ఎన్నో పరిశ్రమలలో మూత పడడంతో ఉపాధి లేక చాలామంది ఇబ్బంది పడుతుంటే ఉపాధి కల్పించాలన్న ద ృఢ సంకల్పంతో ఈ పరిశ్రమని నిర్మించామన్నారు 1000 మంది వరకు ఈ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు ఇప్పటికే 800 మంది వ్యాలీ గ్రీన్ గార్మెంట్ లో పనిచేస్తున్నారన్నారు ఇంతమందికి ఉపాధి కల్పించడం వారికి ఉచితంగా బస్సులు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. రాబోవు రోజులలో మండలానికి ఒక పరిశ్రమ ఏర్పాటు చేస్తామన్నారు. వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో పని చేస్తున్నటువంటి వారందరూ పెరుమాళ్ళ జీవానంద రెడ్డి కి ఉపాధి కల్పించినందుకు క ృతజ్ఞతలు తెలియజేస్తూ న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యాలీ గ్రీన్ గార్మెంట్ స్టాఫ్ మరియు మహిళలు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## ధర్మం కోసం.. ఐక్యత కోసం - హిందూ సమ్మేళనం

జనవరి 3న చింతూరులో

ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

– ఆర్ఎస్ఎస్ చింతూరు శాఖ పిలుపు

హిందువుల కోసం పనిచేసే ఏకైక సంఘం ఆర్ఎస్ఎస్



**చింతూరు, ప్రజా జ్యోతి , జనవరి 1 :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడి వంద సం వత్సరాలు పూర్తి చేసు కున్న సందర్భంగా, వం దేళ్ల నిరంతర క ృషి, వారి సాధించిన విజ యాల గురించి స్మరి స్తూ భవిష్యత్ సాధన మార్గాన్ని నిర్దేశిం చుకునే లక్ష్యంతో హిందూ సమ్మేళనం నిర్వహి ంచనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హిందూ సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో జనవరి మూడో తేదీన చింతూరులో జరిగే ఈ హిందూ సమ్మేళనానికి హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆర్ఎస్ఎస్ చింతూరు శాఖ పిలుపునిచ్చింది. ఈ మేరకు హిందూ సమ్మేళన నిర్వహణ సమితి రూపొందించిన కరపత్రాన్ని స్థానిక విఘ్నేశ్వర ఆలయంలో ఆవిష్కరించారు. శనివారం చింతూరు క్రికెట్ గ్రౌండ్లో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనానికి విశిష్ట అతిథిగా పూర్వ జనానంద సరస్వతి హాజరవుతారని, ముఖ్య అతిథిగా గడ్డం రాంబాబు పాల్గొంటారని నిర్వాహకులు వెల్లడించారు. మహిళా వక్తగా బొమ్మారెడ్డి రమణి ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. సమాజ హితాన్ని ముందుకు తీసుకెళ్లే ఆలోచనలతో, ఐక్యత సందేశంతో జరగనున్న ఈ హిందూ సమ్మేళనం చింతూరు ప్రాంతంలో విశేష ఆదరణ లభించాలని పెద్ద సంఖ్యలో హిందూ వాదులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్ఆర్ఎస్ చింతూరు శాఖ తెలియజేశారు.

# ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జి.కొండూరు టీడీపీ నాయకులు.!!!




**జి.కొండూరు:( డిసెంబర్ 01,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకటక ృష? ప్రసాద్ స్వగ్రామమైన ఐతవరం గ్రామానికి జి.కొండూరు టిడిపి నాయకులు గురువారం భారీగా తరలి వెళ్లారు.నూతన సంవత్సరం పురస్కరించుకొని... జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు,మండల కార్యదర్శి లంక నాగేశ్వరరావు (నాని), గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ కుమార్,పజ్జూరు రవికుమార్ ( వెంకయ్య), పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి),బిసి సెల్ అధ్యక్షులు పటాపంచల నరసింహారావు, అంకేం సురేష్,అంకేం ఇందిరా ప్రియదర్శిని,బాదినేని సీతారామరాజు,పజ్జూరు జగన్, బేతపూడి నరసయ్య, బెజవాడ గణపతి,తదితరులు కలిసి ప్రియతమ నాయకుడు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట క ృష?ప్రసాదు ను పలకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అలాగే కొంతమంది నాయకులు వివిధ సామాజిక మాధ్యమాల్లో కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ....2026 నూతన సంవత్సరం ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమ ృద్ధి కలుగాలని ఎమ్మెల్యే వసంత ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సంవత్సరకాలంలో ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలను చేపట్టి నూతన సంవత్సరంలో మరిన్ని అభివ ృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే విధంగా క ృషి చేస్తానని, నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు దీవెనలు అందిస్తారని ఆశిస్తూ ఎమ్మెల్యే వసంత వెంకట క ృష? ప్రసాద్, నాయకులకు, కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి అండర్-17 కబడ్డీ మహిళలకు క్రీడా దుస్తులు పంపిణీ



**డోన్ ప్రజా జ్యోతి ...** పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించే రాష్ట్రస్థాయి 72వ యూ -17 మహిళ కబడ్డీ పోటీలకు ఉమ్మడి కర్నూలు జిల్లా తరఫున ఎంపిక వెళుతున్న క్రీడాకారునిలకు డోన్ పట్టణంలోని ఎం.జె.పి.రెసిడెన్షియల్ పాఠశాల నందు పి.ఈ.టి.టీచర్ రామక ృష? పర్యవేక్షణలో గత కొన్ని రోజులుగా పర్యవేక్షణ క్యాంపును నిర్వహించారు.ఈ క్యాంపులో ఎంపికైన మహిళ కబడ్డీ టీం సభ్యులకు డోన్ మండలం వలసల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మద్దూరు సుధాకర్,ఆయన కుమారుడు మద్దూరి సూర్య ప్రతాప్ లు తమ సొంత ఖర్చులతో ఎం.జె.పి. ప్రిన్సిపాల్ సంగీత కుమారి చేతుల మీదుగా క్రీడా దుస్తులను అందజేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మన ఉమ్మడి కర్నూలు జిల్లా తరఫున భీమవరంలో నిర్వహించే 72వ యూ -17 మహిళ రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలలో పాల్గొనే మహిళలకు నేడు కబడ్డీ దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని వారు ఆ పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయిలో మన విజేతగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.ఈ.టి.నూర్జహాన్ బేగం, మల్లెంపల్లె మాధవ్ క ృష?, మద్దూరి మహేష్,వంజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పుష్పలంకరణతో సాయిబాబా గ్రామోత్సవం.



**ముత్తుకూరు, జనవరి 1 (ప్రజా జ్యోతి)** క ృష?పట్నం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబాను ప్రత్యేక పుష్పాలంకరణతో గ్రామంలో ఊరేగించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఆలయ ధర్మకర్త మండలం బ ృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉదయాన్నే ఆలయంలో బాబాకు పాలాభిషేకం, వస్త్ర అలంకరణ, అష్టోత్తర నామావళి చేశారు. రంగ రంగ వైభవంగా జరిగిన గ్రామోత్సవంలో గ్రామస్తులు బాబాకు నైవేద్యాలు ఇచ్చారు. బాబా ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. రాత్రి ఆలయంలో పల్లకి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కూన రవికుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ







**- అధిక సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు , నాయకులు**

**- ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి ముచ్చటించిన ఎమ్మెల్యే రవికుమార్**

**ఆమదాలవలస ,ప్రజాజ్యోతి న్యూస్:**నూతన సంవత్సరం ఆరంభమైన నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఉదయం నుంచే పార్టీ కార్యాలయానికి భారీగా జనసందోహం కదలివచ్చారు. నాలుగు మండలాలకు చెందిన నాయకులు , కార్యకర్తలు,సర్పంచులు , ఎంపిటిసిలు,అభిమానులు తరలిరావడంతో పార్టీ కార్యాలయం వద్ద పండగ వాతావరణం నెలకొంది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ, జనసేన , బిజెపిపార్టీ ల సీనియర్ నాయకులు, మండల%--%పట్టణ స్థాయి నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు, కార్యకర్తలు, అభిమానులు మరియు సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కూన రవికుమార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా కేక్ కట్ చేసిన అనంతరం రవికుమార్ పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి శుభాకాంక్షలు పరస్పరం పంచుకున్నారు. ప్రతి ఒక్కరికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరారు.ప్రజాసేవలో ముందుండే ఎమ్మెల్యే రవికు మార్ నాయకత్వాన్ని కొనియాడుతూ ,రానున్న సంవత్సరంలో మరింత అభివ ృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు చేపటాటలని వారు ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతీ ఒక్కరితో కూన రవికుమార్ ఆప్యాయంగా ముచ్చటించి , వారి క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రేమ, అభిమానం, ఆశీర్వాదాలే నా బలం అని తెలిపారు. నూతన సంవత్సరం ఆమదాలవలస నియోజకవర్గ ప్రజల జీవితాల్లో మరింత అభివ ృద్ధి, సుభిక్షం తీసుకురావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నిరంతరం క ృషి చేస్తానని , నియోజకవర్గ అభివ ృద్ధే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే మార్గదర్శకంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని, పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్త ృతంగా తీసుకెళ్లాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, పట్టణ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, ప్రభుత్వ అధికారులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని వేడుకలను మరింత ఘనంగా నిర్వహించారు.

## పెనుగొండకు వాసవి పెనుగొండ గా పేరు మార్చినందుకు సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపిన గుంతకల్లు ఆర్యవైశ్యులు



**గుంతకల్లు జనవరి 1 (ప్రజా జ్యోతి):** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టిల్లు అయిన పెనుగొండ గ్రామాన్ని వాసవి పెనుగొండ గ్రామముగా పేరు మార్చి ప్రభుత్వ ఉత్తర్వు లు విడుదల చేసిన సందర ్ముగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, హ్యూమన్ రిసోర్సెస్ మంత్రి నారా లోకేష్ కి గుంతకల్లు ఆర్యవైశ్యులు ప్రత్యేక క ృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేశారు. ఈ సందరరేగా టిడిపి డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, రామస్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ లోకేంద్రనాథ్, గుణపుటి చంద్రమౌళి,జయంతి రాకేష్, ఎస్ఎంకె లక్ష్మనారాయణ, జనసేన నాయకులు నంబూరి రవితేజ, పత్తి సర్వేశ్వర ప్రసాద్, నాగరాజు మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం ఒకటిన్నర సంవత్సరం పరిపాలనలో ఇప్పటివరకు ఆర్యవైశ్యుల కోరికలైన మా అమ్మ వారి ఆత్మార్పణ దినాన్ని ప్రభుత్వ కార్యక్రమ ముగా ప్రకటించిందని, రాష్ట్ర ఆవిరా్వేము కొరకు అసువు లు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థము అమరావతిలో ఆరు ఎకరాల స్థలం కేటాయించి, శ్రీ పొట్టి శ్రీరాములు స్మ ృతి వనాన్ని ఏర్పాటు చేస్తూ, అందులో వారి కి 58 అడుగుల విగ్రహా న్ని ఏర్పాటు చేస్తున్న సందర ్ముగా మా ఆర్యవైశ్యులంద రూ ఎప్పటికీ వారికి క ృతజ్ఞతా పూర్వకంగానే ఉంటారని, ప్రభుత్వానికి తోడుగా ఉంటారని తెలిపారు.

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఇంటా.. 2026 నూతన సంవత్సర సందడి



**పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువ**

**ఎమ్మిగనూరు జనవరి 01(ప్రజా జ్యోతి ):**స్థానిక పట్టణం లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఇంటి వద్ద 2026 నూతన సంవత్సర వేడుకలు సందడి వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు, అధికారులు అనధికారులు వ్యాపారస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు బొక్కేలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ మాట్లాడుతూ ప్రజలందరూ ఈ ఏడాది సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ప్రజలు, టీడీపీ కార్యకర్తలు, టిడిపి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరం మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 01 :** రుద్రవరం మండలంలోని పలు గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజలందరూ 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కోటి ఆశలతో 2026 నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం అర్ధరాత్రి నుండే సందడి వాతావరణం నెలకొంది. చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రజలందరూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు కూడళ్లు, ఇళ్ల వద్ద కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అందంగా ముస్తాబైన పిల్లలు తమ స్నేహితుల ఇళ్లకు వెళ్లి చాక్లెట్లు, మిఠాయిలు పంచుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని వివిధ రాజకీయ నాయకులు తమ సహచర నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలుపుకోగా, ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది తమ ఉన్నతాధికారుల వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకల సందరరేగా మండలంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. ఎస్సై జయప్ప ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది రాత్రి నుండే ప్రత్యేక గస్తీ నిర్వహించి, వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకున్నారు.

# ప్రజల స్వేచ్ఛే తన రాజకీయ ధ్యేయం : అన్నం సతీష్

## నూతన సంవత్సరం వేడుకల్లో అన్నం సతీష్ ప్రభాకర్ వ్యాఖ్యలు

**బాపట్ల జనవరి 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)ఫ** ... సమాజంలో ప్రతి వ్యక్తి స్వేఛతో, ఆనందంగా జీవించే పరిస్థితులు ఏర్పడినప్పుడే నిజమైన అభివ ృద్ధి సాధ్యమవుతుందని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ పేర్కొన్నారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం బాపట్లలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నియోజకవర్గానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందఠరేగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా అందరూ ఐక్యతతో కలిసి జీవించడంతో పాటు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్నారు. స్వతంత్ర ఆలోచనలతో నిర?యాలు తీసుకుంటూ, వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించే జీవన విధానాన్ని కొనసాగించాలని సూచించారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా కొత్త ఆలోచనలతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు .ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తాను అండగా ఉంటా నని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని అభివ ృద్ధి బాట పట్టాలని ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంగా ఉన్న బాపట్లను సమస్యల రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలని, ప్రజలు కూడా అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలకు పరిష్కారం కనుగొనాలని అన్నారు టిడిపి, జనసేన, బిజెపి, వైసిపి, కాంగ్రెస్ పార్టీల నాయకులతో పాటు నియోజకవర్గ ప్రజలు, అధికారులు, అభిమానులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు




## మేకపాటి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల ప్రజలు



**ఆత్మకూరు ఆర్.సి ఇంచార్జ్,జనవరి 1,ప్రజా జ్యోతి ..** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మర్రిపాడు లోని మేకపాటి గెస్ట్ హౌస్ లో ఉదయగిరి,ఆత్మకూరు నియోజకవర్గాల నుండి ప్రజలు ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కి, వారి సతీమణి టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ మేకపాటి శాంతి కుమారికి కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందఠరేగా మేకపాటి దంపతులు మాట్లాడుతూ ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రెండు నియోజకవర్గ అభివ ృద్ధిలో అమౌంటు సహకారం అందిస్తామని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నూతన సంవత్సరంలో అన్ని రంగాల్లో అభివ ృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు. ప్రజా సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి కోసం ప్రభుత్వం పనిచేస్తుందని వారు తెలియజేశారు.

## బిజెపి నేతకి దేశాయ్ గురు రాజారావు కు గజమాలతో సత్కరించిన అభిమానులు

### నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియ చేశారు



**నందవరం జనవరి 01(ప్రజా జ్యోతి):** ఎమ్మిగనూరు అసెంబ్లి నియోజకవర్గ బిజెపి నేత నందవరం మండలకేంద్రం లో దేశాయ్ నెట్వర్క్ మరియు బిజెపి కార్యలయంలో గురురాజ్ దేశాయ్ గారికి తండోప తండాలుగా అభిమానులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, దేశాయ్ యూత్ సభ్యులు అధికసంఖ్యలొ గజమాలలు, పూలమాలలు శాలువాలతో ఘనంగా నూతన సంవత్సర శుభాకంక్షాలు తెలిపారు.ఈ సందఠరేగా బిజెపి నేత గురురాజరావు దేశాయ్ మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో రైతులకు పాడి పరిశ్రమ, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు శుభాకాంక్షలు తెలిపిన నేతలు.



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 01 ...** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహ పూరిత వాతావరణంలో సోమవారం జరిగాయి. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల ఇళ్లకు పెద్దఎత్తున ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పూల బోకేలు, పండ్లు, శాలువాలు ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్వగ ృహం టీడీపీ నేతలు, కార్యకర్తలతో, అభిమానులతో కిటకిటలాడింది. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, యువనేత భూమా జగత్ రెడ్డి లను అభిమానులు పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందఠరేగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ.. నూతన ఆంగ్ల సంవత్సరంలో అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి క ృపాకటాక్షాలతో నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం 2026 సందఠరేగా స్థానిక అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో కూడా అధికారులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో మండల తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నూర్జహాన్, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ కిషోర్, పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో డిఎస్పి ప్రమోద్, తదితరులు సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ అధికారులకు సిబ్బంది, ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి మెమెంటో, పుష్పగుచ్చాలను అందజేశారు.

## మాజీ ఎంపీ వైఎస్ఆర్సిపి బుట్ట రేణుక గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్సిపి నాయకులు.



**ఎమ్మిగనూరు జనవరి 01 (ప్రజా జ్యోతి ):** కర్నూల్ పట్టణంలోని కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ వైఎస్ఆర్సిపి బుట్ట రేణుక గారి పార్టీ కార్యాలయంలో బుట్ట రేణుక ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అలాగే ప్రజలందరినీ సుఖసంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, మాజీ కౌన్సిలర్ మధుబాబు, చేనేత మల్లికార్జున ,సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్,ఇబ్రహీం,జశ్వంత్, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు, పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో ఘనంగా 2026 నూతన సంవత్సరం వేడుకలు

### బుట్టా రేణుక గారి కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఉత్సవ వాతావరణం



**ఎమ్మిగనూరు జనవరి 01(ప్రజా జ్యోతి):** పట్టణంలోని కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక కార్యాలయం నందు 2026 నూతన సంవత్సరం వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి.ఈ నూతన సంవత్సరం వేడుకల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్, పార్టీ సీనియర్ నాయకులు, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందఠరేగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ గజమాలాలతో బుట్టా ప్రతుల్ గారిని, బుట్టా శివ నీలకంఠ గారిని ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతం, యువత భాగస్వామ్యం, ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగాలనే సంకల్పాన్ని ఈ సందఠరేగా నేతలు పునరుదౌటించారు.ఈ కార్యక్రమం అంతటా ఐక్యత, అనుబంధం, ఉత్సాహం వెల్లివిరిసిన ద ృశ్యాలతో ఎమ్మిగనూరు రాజకీయ వేదికపై కొత్త సంవత్సరానికి శుభారంభం చేసినట్లుగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలకు మరింత శోభను చేకూర్చారు.

## సి.ఎస్.ఐ చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**దువ్వూరు,జనవరి 01 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రం క్రిస్టియన్ క్వాటర్స్ లోని సి.ఎస్.ఐ చర్చిలో గురువారం ఘనంగా నూతన సంవత్స రం వేడుకలు చేశారు.పాస్టర్ టి.అర్నిష్ రాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు.ఒకరికిఒక్కరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కోట్ల కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మిగనూరు టిడిపి నేతలు



**ఎమ్మిగనూరు జనవరి 01 (ప్రజా జ్యోతి ):**తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రివర్యులు, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కి 2026- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి కోట్ల అభిమానులు, టిడిపి నేతలు పెద్ద ఎత్తున డోన్ కు తరలి వెళ్లారు. డోన్ లో కోట్లను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందఠరేగా కోట్ల మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కోట్లకు శుభాకాంక్షలు తెలిపేందుకు వెళ్లిన వారిలో టిడిపి నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, మంత్రాలయం నియోజకవర్గం నాయకులు కౌతాళం సంజీవరెడ్డి, కదిరికోట ఆదెన్న,నందవరం మండలం నాయకులు ముగతి వీరారెడ్డి, కడివెళ్ళ మాజీ ఎంపీటీసీ పిబి లింగన్న, మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, మల్కాపురం పురుషోత్తం రెడ్డి, మాసుమాన్ దొడ్డి బోయ శ్రీనివాసులు, పార్లపల్లి పాపారాయుడు, పర్లపల్లి ఊరుకుంద, కె . తిమ్మాపురం బిటి చిన్న హనుమంతులతో పాటు గోనెగండ్ల మండలం నుండి భారీగా తరలి వెళ్లారు.

## జి.కొండూరు లో నూతన సంవత్సరం పురస్కరించుకొని అధిక ధరలకు చికెన్, మటన్ విక్రయాలు...!!!

### జేబులు నింపుకుంటున్న విక్రయదారులు ...!

### ఆవేదన వ్యక్తం చేస్తున్న... చికెన్,మటన్ వినియోగదారులు ..!!








**జి.కొండూరు:( డిసెంబర్ 01 ,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొ ండూరు):** మండల కేంద్రమైన జి.కొండూరులో నూతన సం వత్సరం పురస్కరించుకొని గురువారం చికెన్, మటన్ అధిక ధరలకు విక్రయిస్తూ... జేబులు నింపుకుంటున్న విక్ర యదారులు..!!! ఈ సందఠరేగా అధిక ధరలకు చికెన్,మటన్ విక్రయంతో వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు.సహజంగా చిన్న బాయిలర్ కేజీ చికెన్ 220 రూపాయలు ఉండగా, పెద్ద బాయిలర్ చికెన్ కేజీ 240 రూపాయలు పలికేది..!!అలాగే కేజీ మటన్ 800 రూపాయలు ఉండగా, నూతన సంవత్సరం పురస్కరించుకొని జేబులు నింపుకోవడానికి, చికెన్ కేజీ 320 రూపాయలకు, మటన్ 1000 రూపాయలకు, అధిక ధరలకు అమ్ముతూ....వినియోగదారులను దోచుకుంటున్నారు.ఈ విషయం పై అనేకమంది వినియోగదారులు చికెన్,మటన్ దుకాణదారుల అధిక ధరలకు విక్రయించే విధానాన్ని నియంత్రించే విధానంలో ప్రభుత్వ అధికారులు “నిమ్మకు నీరు ఎత్తినట్లు” ఉన్నారని వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. అదేవిధంగా పలు దుకాణాల్లో... దుకాణదారుడు చికెన్,మటన్ విక్రయించే విధానంలో కాటాలో సైతం వినియోగదారులను మోసం చేస్తూ... అధిక ధరలకు విక్రయిస్తూ....జేబులు నింపుకోవడం పై వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ శాఖ అధికారులు తూనికల శాఖ అధికారి అలాగే ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే స్పందించి,అధిక ధరలకు చికెన్, మటన్ దుకాణదారులను విక్రయించడం పై పలు చర్యలు తీసుకోవాలని వినియోగాలు కోరుతున్నారు.

## సి.ఎస్.ఐ చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**దువ్వూరు,జనవరి 01 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రం క్రిస్టియన్ క్వాటర్స్ లోని సి.ఎస్.ఐ చర్చిలో గురువారం ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు చేశారు.పాస్టర్ టి.అర్నిష్ రాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు.ఒకరికిఒక్కరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలకు మరింత సమర్ధవంతమైన మెరుగైన సేవలను అందించాలి.

**పోలీస్ అధికారులు, సిబ్బంది హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి.**

**-వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.**

**పోలీస్ పెరేడ్ మైదానంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు...కేక్ కట్ చేసి పోలీస్ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్.పి**





**జనవరి 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026 వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ముందుగా దేవాదాయ శాఖకు చెందిన వేదపండితులు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ కి వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం జిల్లా ఎస్పీ నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి, అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, కేక్ అందజేసారు. వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, స్పెషల్ బ్రాంచి, డిసిఆర్బి , ఏ.ఆర్, జిల్లా పోలీసు కార్యాలయంలో పని చేసే అధికారులు, సిబ్బంది మరియు జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు సబ్ డివిజన్ వారీగా విచ్చేసి జిల్లా పోలీస్ కార్యాలయ పెరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను, పూలమొక్కలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - ఈ నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు జరగాలని, పోలీసుశాఖ నిర్ధేశించుకున్న లక్ష్యాలను చేరుకొనే విధంగా సమర్ధవంతంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని, ప్రజలందరికీ మంచి సేవలందిస్తూ పోలీసుశాఖ ప్రతిష్టను మరింతపెంచేలా విధులు నిర్వర్తించాలన్నారు. మరింత సమర్ధవంతమైన పోలీసింగ్ తో 2026లో జిల్లా ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్నారు. ద్విచక్ర వాహనాలలో వెళ్ళేటపుడు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా, క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. పోలీసు అధికారులు,సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, ప్రజలు, ఈ నూతన సంవత్సరంలో క్షేమంగా, సంతోషంగా ఉంటూ నిర్దేశించుకొన్న లక్ష్యాలను చేరుకొని, విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలంతా శాంతియుత వాతావరణంలో, ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా జీవించే విధంగా పోలీసులు చేపట్టే చర్యలకు ప్రజలు కూడా తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అడిషనల్ ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, రాజంపేట ఏ.ఎస్.పి మనోజ్ రామనాథ్ హెగ్డే, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భావన, మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్ర ప్రసాద్, జమ్మలమడుగు డి.ఎస్.పి వెంకటేశ్వర రావు, డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, జిల్లాలోని సి.ఐ లు, ఎస్.ఐ లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కరమే ధ్యేయంగా పోరాటాలు

**రాష్ట్ర విద్యారంగ సంక్షోభాన్ని ప్రశ్నిస్తూ నూతన సంవత్సరంలో ఉద్యమాన్ని ఉధ్ధృతం**

**కూటమి సర్కార్ విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాడే కాలం ఇది**

**– ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులేసు**





**జనవరి 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఆర్ఎస్ఎఫ్ కడప జిల్లా కమిటి ఆధ్వర్యంలో కడప నగరంలోని భగత్ సింగ్ పార్క్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యారంగ సంక్షోభాన్ని ప్రశ్నిస్తూ, నూతన సంవత్సరంలో ఉద్యమాన్ని ఉధ్ధృతం చేయాలని కూటమి సర్కార్ విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కరమే ధ్యేయంగా పోరాడే కాలం ఇది అని విద్యార్థులకు ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులేసు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన 20 మాసాలలోనే విద్యారంగం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుని ఉందని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6 వేల 4వందల కోట్లకు చేరు కుని, ప్రైవేట్ కాలేజీలు మూత పడటం, విద్యార్థుల సర్టిఫికెట్లు జారీ చేయకపో వటం, ఉన్నత విద్యకు విద్యార్థులు దూరంమే వారి భవిష్యత్తును అంధ కార ంలోకి నెట్టి వేస్తుందని అన్నారు. నిరుద్యోగ సమస్యతో 90శాతం ఇంజినీరింగ్ గ్రాడ్యు యేట్లు ఉద్యోగాలు లేకా ఆన్లైన్ సర్వీస్ లకు, జొమోటో లాంటి తక్కువ జీతాలకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారంమే ధ్యేయంగా,ఫీజు రీయింబర్స్మెంట్ బకా యిల కారణంగా రాష్ట్రంలో 60 ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు మూత పడ్డాయాన్నారు. ప్రభుత్వ పాఠశాలలు-కాలేజీలను బలోపేతం చేయాలని, నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలి, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపే వరకు పోరాడతాం అన్నారు ఈ విద్యారంగ సంక్షోభాన్ని తీవ్రంగా ప్రశ్నిస్తూ,రాయలసీమ ప్రాంతంలో మూసివేసిన నందలూరు ఆల్విన్ ఫ్యాక్టరీ, చెన్నూరు చెక్కర ఫ్యాక్టరీ, పొద్దుటూరు పాల ఫ్యాక్టరీ, విభజన చట్టంలో చెప్పబడిన కడప ఉక్కు పరిశ్రమ సాధనకై, కడప బెంగళూరు రైల్వే లైన్ పూర్తి చేయాలని నూతన సంవత్సరం 2026లో నూతనోత్సాహంతో ఉద్యమాన్ని మరింత ఉధ్ధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

## కోట గోవిందరావుకు శుభాకాంక్షలు వెల్లువ

**- జనసందోహంగా తరలివచ్చిన నాయకులు , కార్యకర్తలు**

**- ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన కోట**

**- నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శుభఫలితాలు కలగాలి**

**- వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు**







**ఆమదాలవలస ,ప్రజాజ్యోతి న్యూస్ :**ప్రతీ ఒక్కరి జీవి తంలో నూతన సంవత్సరం ఆశలు ,ఆశయాలు , సా నుకూల మార్పులకు ప్రతీ కగా నిలుస్తుందని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు అన్నారు. నూతన సంవత్సరం ప్రారం భం అయిన నేపధ్యంలో వివిధ హోదాల్లో గల నా యకులు , క్లస్టర్ ఇం చార్జులు , కార్యకర్తలు , అభిమానులు ,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గోవి ంద రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి యజేశారు. ఉదయం నుండే నాయకులు , కార్య కర్తలు ,అభిమానులు తరలిరావడంతో ఆయన నివాసం వద్ద పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వైసీపీ జెండా రంగులతో కూడిన కేక్ కట్ చేసిన అనంతరం కోట గోవింద రావు పార్టీ శ్రేణులు , ప్రజలతో కలిసి శుభాకాంక్షలు పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతీ ఒక్కరినీ ఆయన ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన ప్రజల అందరి జీవితాల్లో ఆనందం ,ఆరోగ్యం , శాంతి నెలకొనాలని ఆకాక్షించారు. వైఎస్సార్సీపీ పార్టీపై ,నాయకత్వం పై ప్రజలు చూపించిన ఆప్యాయత ,అనురాగం ,ప్రేమానురాగాలు భవిష్యత్ లో కూడా ఇలానే కొనసాగాలన్నారు. ప్రజల ప్రేమ ,అభిమానం , ఆశీర్వాదమే తన బలమని పేర్కొన్నారు. వైసీపీ పార్టీ సిద్ధాంతాలు ప్రజాస్వామ్యానికి , సామాజిక న్యాయానికి ,బలమైన సంక్షేమానికి పునాది అని పేర్కొన్నారు.పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త ,నాయకుడు ,అభిమాని కష్టపడి పనిచేయాలని ,గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేసి పార్టీని బలంగా నిలబెట్టే బాధ్యత అందరిపైనా ఉందని పిలుపునిచ్చారు.

## నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించిన- ఎమ్మెల్యే చిర్రి

**బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నూతన సంవత్సరం 2026 వేడుకలు ఘనంగా నిర్వహించారు .**

**ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.**

**రానున్న సంవత్సరంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత అభివృద్ధి దిశగా పనిచేస్తామని అన్నారు.**



**జనవరి ..01..( ప్రజాజ్యోతి/ జీలుగుమిల్లి )....** జీలుగుమిల్లి మండలం కేంద్రంలో బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నూతన సంవత్సరం 2026 వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భారీ సంఖ్యలో హాజరై పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి శాలువాలతో సత్కరించి, పూల మొక్కలు అందజేసి ఆత్మీయంగా అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, నూతన సంవత్సర వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించబడినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రానున్న సంవత్సరంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత అభివృద్ధి దిశగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఏపీలో అతిపెద్ద జిల్లాగా కడప



**డాక్టర్ ప్రతాప్ కడప స్టాఫ్ రిపోర్టర్ ...** ఏపీలో జిల్లాలపునర్విభజనతో విస్తీర?ంలో అతిపెద్ద జిల్లాగా కడప నిలిచింది. గతంలో అనంతపురం తొలి స్థానంలో ఉండేది. రాజంపేట నియోజకవర్గం జిల్లాలో చేరడంతో 12,507 చదరపు కిలోమీటర్ల విస్తీర?ంతో భూభాగ పరంగా మొదటి, 22.96 లక్షల ప్రజలతో జనాభా పరంగా రెండోస్థానంలో ఉందని అధికారులు తెలిపారు. జనాభా పరంగా చూస్తే 3,49,953 మందితో పోలవరం చివరి స్థానంలో ఉండే అవకాశముంది. కొత్త జిల్లాలపై పూర్తి గణాంకాలు తెలియాల్సి ఉంది.

## మాజీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే నివాసంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న ముడిమేళ నాగకుమార్ రాజ్



**శిరివెళ్ళ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 01 ...** శిరివెళ్ల మండల కేంద్రంలోని గంగుల ముఖ్య అనుచరులు వైసిపి యువ నేత కాపు సామాజిక నాయకులు ముడి మేళ నాగ్ కుమార్ రాజ్ మరియు ఆయన తనయుడు ముడిమేళ సందీప్ రాయల్ ఇరువురు పెద్ద ఎత్తున కార్యకర్తలతో ఆళ్లగడ్డకు వెళ్లి మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి నివాసానికి వెళ్లి వారికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే గంగుల నివాసంలో న్యూ ఇయర్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి 2026 కొత్త సంవత్సర వేడుకలను అత్యంత వైభవంగా సంతోషకర వాతావరణంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గంగుల ప్రభాకర్ రెడ్డి కి ఆయన సతీమణి గంగుల ఇందిరమ్మ కి మరియు గంగుల బిజేంద్రారెడ్డి దంపతులకు పట్టు శాలువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గంగుల అభిమానులు ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో నూతన సంవత్సరం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించినట్లు ముడిమేల నాగ కుమార్ రాజ్ తెలియజేశారు.

## మోతుగూడెం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలతో నూతన సంవత్సరానికి స్వాగతం

**క్రైస్తవ సోదరుల భక్తి శ్రద్ధలతో న్యూ ఇయర్ ప్రార్థనలు**





**మోతుగూడెం,జనవరి 01 (ప్రజాజ్యోతి):** మోతుగూడెం,పోల్లూరు గ్రామాల్లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు ఘనంగా ప్రార్థనలు నిర్వహించారు.నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ స్థానిక చర్చిల్లో ప్రత్యేక ప్రార్థన సభలు ఏర్పాటు చేయగా,ఉదయం నుంచే విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాస్టర్లు క్రీస్తు ప్రేమ,శాంతి,సేవా భావం, మానవత్వం వంటి సందేశాలను విశ్వాసులకు బోధించారు.కొత్త సంవత్సరం అందరికీ శుభాలు, ఆరోగ్యం,సమృద్ధి తీసుకురావాలని ప్రార్థనలు నిర్వహించారు.చర్చిల ప్రాంగణాలు పండుగ వాతావరణంతో అలంకరించబడి,భక్తి శ్రద్ధలతో మార్మోగాయి.ప్రార్థనల అనంతరం చర్చికి వచ్చిన విశ్వాసులకు భోజన ఏర్పాట్లు చేయగా,సోదరభావంతో అందరూ కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, యువత,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, ఆధ్యాత్మికంగా జరుపుకున్నారు. గ్రామాల్లో పరస్పర సౌహార్ద వాతావరణం నెలకొని, నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



**జనవరి 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ...** ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అందులో భాగంగా కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యేని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కామనూరు రాధానగర్ ఆయన స్వగృహం నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా పోలీస్ శాఖ సేవలను ప్రశంసించిన జిల్లా ఎస్పీ

**బాపట్ల జనవరి 01 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) ఫ** నూతన సంవత్సరం%--%2026 సందర్భంగా బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ కేక్ కట్ చేసి జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గత ఏడాది జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని ప్రశంసించారు. మొంథా తుఫాను సమయంలో పోలీస్ శాఖ వేగంగా స్పందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టిందన్నారు. తుఫాను అనంతర పరిస్థితుల్లో ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా, ప్రమాదకర పరిస్థితులను వెంటనే తొలగించడంతో 25 మంది ప్రాణాలను కాపాడగలిగామన్నారు.పర్చూరు, అద్దంకి, చిన్నగంజాం, ఇంకొల్లు తదితర ప్రాంతాల్లో వరదల సమయంలో చిక్కుకున్న పలువురిని పోలీసులు చాకచక్యంగా రక్షించారని తెలిపారు. అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరుగురు సిబ్బందిని వరద నీటిలో నుంచి సురక్షితంగా బయటకు తీసుకువచ్చిన ఘటనకు గాను అద్దంకి సీఐకి రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసాపత్రం అందజేయడం జిల్లాకు గర్వకారణమన్నారు.సైబర్ నేరాల నియంత్రణలో కూడా జిల్లా పోలీస్ శాఖ మంచి ఫలితాలు సాధించిందన్నారు. డిజిటల్ అరెస్ట్ తరహా నేరాలు, నకిలీ వెబ్‌సైట్ల ద్వారా మోసాలకు పాల్పడుతున్న ముఠాలను విజయవంతంగా ఛేదించామని తెలిపారు. సైబర్ నేరాల బాధితులకు రూ.1.06 కోట్ల నగదును తిరిగి అందజేశామని పేర్కొన్నారు. ఈ సేవలను గుర్తించి జిల్లా పోలీస్ శాఖకు రాష్ట్ర డీజీపీ నుంచి ఏబీసీడీ అవార్డు లభించిందన్నారు.నూతన సంవత్సరంలో మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల



నియంత్రణ, సైబర్ నేరాల అరికట్టడంపై ప్రత్యేక ద ృష్టి సారించాలని పోలీస్ అధికారులకు సూచించారు. పర్యాటక ప్రాంతమైన సూర్యలంక తదితర సముద్రతీరాల్లో భద్రతను కట్టుదిట్టం చేసి, మద్యం సేవించి ప్రమాదాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రోన్‌ల ద్వారా నిఘా, నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీలు, పాత నేరస్తులు నేరాలకు పాల్పడకుండా కౌన్సెలింగ్, పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. 2026లో జిల్లాను మరింత సురక్షితంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ యంత్రాంగం అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## కోడి పందాల స్థావరం పై పోలీసుల దాడి

**వేలేరుపాడు :01 జనవరి వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )...** కన్నాయిగుట్టలో గురువారం కోడి పందాలు నిర్వహిస్తున్న ట్టు పోలీస్ లకు పక్కా సమాచారం అందడం తో దాడి చేసి నలుగురుని అదుపులో కి తీసుకున్నట్టు, వారి వద్ద నుండి రెండు కోడిపుంజులు, వెయ్యి రూపాయల నగదు స్వాదినం చేసుకున్నట్లు ఎస్ ఐ పి,నవీన్ కుమార్ తెలిపారు.

## నేడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ అంతరాయం: ఏడి నాగేంద్రప్రసాద్



**గుంతకల్లు జనవరి 1 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని మార్కెట్ యార్డు 33/11 కె.వి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తు లు కారణంగా నేడు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు పట్టణంలోని 60 అడుగుల రోడ్ తిలక్ నగర్, మార్కెట్ ఏరియా,ఎస్.ఎన్. పేట,నాగప్ప కాలనీ,ప్రభుత్వ ఆసుపత్రి మెయిన్ రోడ్, ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలు, మరియు మిల్ కాలనీ, అంబేద్కర్ నగర్, సోనియా గాంధీ కాలనీ,భీమ్ రెడ్డి కాలనీ, ఇండస్ట్రియల్ ఏరియా, తిమ్మాపురం గ్రామం ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడి నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించా లని కోరారు.

## గురువారం శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయంలో ఘనంగా జరిగిన తెప్పోత్సవం



**జనవరి 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ...** పులివెందులలోని శ్రీరంగనాథ స్వామి వారి ఆలయంలో గురువారం సాయంత్రం నాలుగున్నర గంటలకు తెప్పోత్సవ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఇందులో భాగంగా రామేశ్వరం కాశి నుంచి తీసుకొచ్చిన పవిత్ర జలాలతో స్వామివారి పుష్కరినిని సంప్రోక్షణ చేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తెప్పోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తుల సందర్శనార్థం ఈరోజు ఉంచారు. ఈ కార్యక్రమానికి భక్తులందరూ హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారని ఆలయ వర్గాలు తెలిపాయి.

## పేకాట ఆడుతున్న వారిపై ప్రత్తిపాడు పోలీసులు దాడులు

### నలుగురు అరెస్ట్, రూ. 2550 స్వాధీనం ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం



**కాకినాడ జిల్లా జనవరి 01 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)...** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై ప్రత్తిపాడు పోలీసులు గురువారం దాడులు జరిపారు.ధర్మవరం సమీపంలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం తన సిబ్బందితో కలసి పేకాట స్థావరంపై దాడిచేశారు.పేకాట ఆడుతున్న వారినుంచి రూ.2550 నగదు స్వాధీనం చేసుకుని పేకాట ఆడుతున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఎస్ లక్ష్మి కాంతం తెలిపారు.మండల పరిధిలో కోడి పందాలు,గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై లక్ష్మీకాంతం హెచ్చరించారు.

## శ్రీనాథ్ మూర్తి ఆధ్వర్యంలో శుభాకాంక్షల కార్యక్రమం

### మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తిని కలిసిన యువత



**గుడిబండ, (ప్రజా జ్యోతి) జనవరి 1:** గుడిబండ మండలంలోని జమ్మలబండ పంచాయతీ పరిధిలోని జంబులబండ గ్రామ యువత, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మడకశిర నియోజకవర్గానికి చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నివాసానికి వెళ్లిన యువత, ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన వారు, ఆయనకు కూడా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి నేత ృత్వంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. నాయకుల పట్ల గౌరవం, అభిమానం వ్యక్తం చేసిన యువత, కొత్త సంవత్సరంలో గ్రామాభివ ృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## రేఖపల్లికి చెందిన వ్యక్తిని భారతీయ జనతా పార్టీ నుండి శాస్వితంగా తప్పించాలి...

### భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి!



**వి.ఆర్.పురం,జనవరి1(ప్రజాజ్యోతి)**అవినీతి పరులకు భారతీయ జనతా పార్టీలో స్థానం లేదని,జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి, ఆరోపించారు. గురువారం,ప్రెస్ నోట్, విడుదల చేశారు.ఈ సందర్భంగా,భారతీయ జనతా పార్టీ జిల్లాకార్యదర్శి,బొర్రా కామేశ్వరి,మాట ్లాడుతూ!భారత జనతాపార్టీ, ఓ.బి.సి మోర్చా జిల్లా అధ్యక్షులుగా నూతన బాధ్యతలు తీసుకున్న వరరామచంద్రాపురం,రేఖపల్లికి,చెందిన,అవినీతి ఆరోపణపై విచారణ చేసి తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని,భారతీయ జనతా పార్టీకి,విజ్ఞప్తి చేశారు.పార్టీపేరుచెప్పి రాష్ట్రఅధ్యక్షులు పి.వి.ఎన్, మాధవ్, పేరుచెప్పి డబ్బుఆశతో లంచాలకు పాల్పడుతున్నాడని,తీవ్ర విమర్శలు చేశారు.సదరు వ్యక్తి పై అనేక ఆరోపణలు ఉన్నాయని,తెలిపారు. పార్టీనుండి తక్షణమే సస్పెండ్ చేయాలని,సూచించారు.గతంలో కూడా పార్టీకి చెడ్డపేరు తెచ్చాడని,వేరే పార్టీ కార్యకర్తలకు మాయమాటలుచెప్పి బి.జె.పి పార్టీలో జాయినింగ్స్ పేరుతో బి.జె.పి,పార్టీకి మాయనిమచ్చ తెచ్చారని,గుర్తు చేశారు.ఇలాంటి చిల్లర రాజకీయాలు చేసే వారిని సరే అని వదిలేస్తే ఇప్పుడిప్పుడే బలోపేతం అవుతున్న భారతీయ జనతా పార్టీకి తీవ్ర నష్టమని చెప్పారు.అదే స్వార్థంతో కొంతమంది పార్టీపెద్దలను వెంటబెట్టుకుని పదవులు దక్కించుకుని లక్షలరూపాయలు లంచాలను దండుకుంటున్న ఈ చిల్లర రాజకీయాలు చేసే నాయకుణి?, శాస్వితంగా నుండి తప్పించాలని రాష్ట్ర నాయకులను కోరారు. పార్టీలో పెద్దమనిషిగా చలామణి అవుతూ రాష్ట్ర అధ్యక్షులు పేరువాడుకుని లంచాలకు పాల్పడుతూ లక్షల రూపాయలు దండుకుంటున్నాడని విమర్శించారు. స్వఛ్ఛంద సంస్థల పేరుచెప్పి సంస్థలనుండి వచ్చిన సహాయక నిధుల్ని పక్కదోవ పట్టిస్తున్నాడని ఇలాంటి వ్యక్తి అవసరమాని అన్నారు.పార్టీలో పెద్దమనిషి ముసుగుతో ఉంటున్న ఇలాంటి చీడపురుగుల్ని కఠినంగా శిక్షించి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని,సూచించారు.

## అభిమానుల మధ్య సందడిగా మాజీ ఎంపీటీసీ సూర్యనారాయణ పుట్టినరోజు వేడుకలు



**ఎటపాక,జనవరి 01 (ప్రజాజ్యోతి):** విస్సాపురం మాజీ ఎంపీటీసీ నిడదవోలు సూర్యనారాయణ పుట్టినరోజు వేడుకలు ఎటపాక మండలం నల్లకుంట గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు గ్రామస్తులు,నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సూర్యనారాయణ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ, ప్రజాసేవే లక్ష్యంగా సూర్యనారాయణ గ్రామ అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేశారని ప్రశంసించారు. అవసర సమయంలో ప్రతి ఒక్కరికీ అండగా నిలవడం ఆయన ప్రత్యేకతగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా సూర్యనారాయణ గ్రామ ప్రజలకు,అభిమానులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన సంవత్సరం అందరి జీవితాల్లో సుఖసంతోషాలు,ఆరోగ్యం, శాంతి,అభివ ృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్సై కుటుంబరావు,ఆకుల కొండలరావు (కొండయ్య),కరి సత్యనారాయణ,నక్క సూరిబాబు,రాము చౌదరి, ఏసుపాక వెంకట్, నల్లకుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు కొమరం నగేష్,బాలు,సల్మాన్, కొరసా సుశీల,కన్నమ్మ తదితరులు పాల్గొన్నారు. వేడుకలు స్నేహపూర్వక వాతావరణంలో, ఆనందోత్సాహాలతో కొనసాగాయి.

## శాప్ డైరెక్టర్ కోవ్వాసు జగదీశ్వరి క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా.

నూతన సంవత్సరం వేడుకల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే వేడుకలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు, గిరిజన సంఘాల నేతలు, ఉపాధ్యాయ సంఘాలు,

ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, ఉపాధ్యాయులు, పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి , నాయక్ దంపతులను సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

2026 నూతన సంవత్సరంలో ప్రజాలందరికీ మంచి జరగాలని సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు కోరారు.






**జనవరి..1 (ప్రజాజ్యోతి/ పోలవరం ప్రతినిధి)**

పోలవరం మండలం చేగొండపల్లిలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి..శాప్ డైరెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సరం వేడుకలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు, గిరిజన సంఘాల నేతలు, ఉపాధ్యాయ సంఘాలు, ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, ఉపాధ్యాయులు, పలు శాఖల అధికారులు సిబ్బంది, పోలవరం నియోజవర్గం నుండి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, పత్రిక ప్రతినిధులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని పూల బొకేలు, పచ్చని మొక్కలు అందించి,శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి , నాయక్ దంపతులను సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలు సంఘాల నాయకులు , అభిమానులు తీసుకువచ్చిన కేకులను శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి కట్ చేశారు. పలు న్యూ ఇయర్ క్యాలెండర్ లను జగదీశ్వరి ప్రారంభించారు.నాయకులు అభిమానులు క్రీడాకారులు ప్రజలు సందడితో శాప్ డైరెక్టర్ కార్యాలయంలో పండగ వాతావరణం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేసిన కూటమి నాయకులకు, ఉద్యోగస్తులకు, క్రీడాకారులకు , పలు సంఘాల నాయకులకు పోలవరం నియోజకవర్గ ప్రజలకుఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ధన్యవాదాలు తెలిపారు. 2026 నూతన సంవత్సరంలో ప్రజాలందరికీ మంచి జరగాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నామని జగదీశ్వరి అన్నారు.

# నామన పరమేశ్వరరావుకి ఘన సన్మానం ప్రగతి ప్రదాత బిరుదును ప్రధానం చేసిన గ్రామస్తులు




**తాళ్లపూడి, జనవరి 1, ప్రజాజ్యోతి న్యూస్ ఫ** తాళ్లపూడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నామన గంగరాజు తాళ్లపూడి గ్రామంలో పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవయే ముఖ్య కర్తవ్యం గా భావించి తాళ్ల పూడి గ్రామంలో గ్రామ ప్రజలకు ఎనలేని సేవలు అందించిన నామన గంగరాజు బాటలోనే ఆయన తనయుడు నామనపరమేశ్వరరావు కూడా తన చిన్న వయసు నుండి ప్రజా సేవకే అంకితమై తండ్రి బాటలోనే గ్రామ సమస్యలు ప్రజా సమస్యలు గుర్తించి గ్రామానికి ఏదైనా మంచి చేయాలని ఉద్దేశంతో సర్పంచిగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీకి ప్రజలకు ఎనలేని సేవలో అందించిన నామన పరమేశ్వరరావు సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ ఆయనకురాజమహేంద్రవరం పార్లమెంటరీ అఫీషియల్ స్పోక్ పర్సన్స్ పదవి కట్టబెట్టిన సందరరేగా తాళ్లపూడి మండల ప్రజలు ధన్యవాదాలు తెలుపు పరమేశ్వరరావు కి గుండుబోగుల పోసిబాబు బ్రదర్స్ మరియు యన్ పిఆర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అనంతరం పరమేశ్వరరావు కి గ్రామ ప్రజలు ప్రగతి ప్రదాత బిరుదును కి ప్రధానం చేశారు .ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నామన పరమేశ్వరరావు గ్రామానికి ఎనలేని సేవలు చేశారని అధికార పక్షాన ప్రతిపక్షంలో ఉన్న గ్రామ అభివ ృద్ధి కొరకు పట్టు వదలని విక్రమార్కుడిలా గ్రామం కొరకు ప్రజల కొరకు ప్రభుత్వాలతో పోరాడి గ్రామానికి అత్యధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివ ృద్ధి చేసిన ఘనత నామన పరమేశ్వరరావు దక్కుతుందని ఎమ్మెల్యే అన్నారు . ఈ సందరరేగా పార్టీ కోసం కష్టపడిన 43 మంది సీనియర్ కార్యకర్తలను సత్కరించారు.తాళ్లపూడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గోకవరపుమాణిక్యాలరావుమాట్లాడుతూ సర్పంచ్ గా గ్రామ పౌరుడిగా చిన్న వయసులోనే గ్రామ అభివ ృద్ధి కొరకు పరమేశ్వరరావు పాటుపడ్డారని కొనియాడారు. ఈ సందరరేగా నామన పరమేశ్వరరావు మాట్లాడుతూ నా జీవితకాలమంతా తాళ్లపూడి గ్రామ ప్రజలకు ప్రజాసేవ చేయడానికి ముందుంటానని అలాగే తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా క ృషి చేస్తానని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయి చౌదరి, కంటమని రామక ృష?, కొటారు వెంకట్రావు,టిడిపి మండల అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్, నామన రవికుమార్, జడ్డు శ్రీనివాస్, తాళ్లపూడి మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉడత వీరేంద్ర,మరియు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# మాజీ స్పీకర్ తమ్మినేని ఇంట పండగ వాతావరణం





- నూతన సంవత్సర నేపథ్యంలో అధిక సంఖ్యలో తరలివచ్చిన నాయకులు , కార్యకర్తలు,అభిమానులు
- జనసందోహంగా మారిన తమ్మినేని నివాసం
- ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన తమ్మినేని



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:**నూతన సంవత్సరం నేపథ్యంలో తమ్మినేని ఇంట పండుగ వాతావరణం నెలకొంది. నాలుగు మండలాలకు చెందిన నాయకులు , కార్యకర్తలు ,అధికారులు ,అనధికారులు ,అభిమానులతో పాటు శ్రీకాకు ళం జిల్లా ,ఇతర జిల్లాల నుండి నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం కు ,యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ కు శుభాకాంక్షలు తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలు , అభిమా నులతో ఈ వాతావరణం ఉతా ్సహంగా మారింది. పార్టీ పట్ల నిబద్ధత , ఐక్యతను ప్రతిబి ంబించేలా జరిగిన ఈ నూతన సంవత్సరం శుభాకాంక్షల కార్యక్రమం ,వైసిపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందరరేగా వారికి పుష్పగ ుచ్ఛం అందజేసి ఆ భగవం తుడు ఆయురారోగ్యాలు ప్రసా దించి , మరింత రాజకీయ ప్రగతి కలగాలని ఆకాంక్షిం చారు. పార్టీ పటిష‘త , ప్రజాసేవే లక్ష్యంగా గుర్తుచే సుకుంటూ ,రాబోయే రోజుల్లో కూడా ఆయన నాయకత్వం పార్టీకి మరి ంత బలాన్ని చేకూర్చాలని ఆశాభావం వ్యక్తం చేశారు.గతంలో శాసన సభ స్పీకర్ గా ఆయన నిర్వర్తించిన భాద్యతలు , ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పనిచేసిన తీరు ,పార్టీ పట్ల చూపిన అంకితభావాన్ని ఈ సందరరేగా పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ సందరరేగా తమ్మినేని సీతారాం మాట్లా డుతూ పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తనపై చూపుతున్న ప్రేమాభిమానాలకు క ృత్షతలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతీ ఒక్కరికీ శుభప్రదంగా ఉండాలని , వైసిపి పార్టీ మరింత బలోపేతం కావాలంటే ప్రతీ ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రజాసేవే ద్యేయంగా ముందుకు సాగాలని ,పార్టీ సిద్ధాంతాలు ,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. తమ్మినేనికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) ,కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు, విజయనగరం జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు కిల్లి వెంకట సత్యన్నారాయణ, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు, ఆమదాలవలస ఎంపీపీ కిల్లి శ్రీరామ్మూర్తి , బెండి గోవింద రావు , పొందూరు మండల పార్టీ మాజీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే కోట్ల కు శుభాకాంక్షలు తెలిపిన ఆలమోహన్ రెడ్డి




**డోన్ ప్రజా జ్యోతి ....**పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోట్ల విజ యభాస్కర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి తండో పతండాలుగా ప్రజలు వచ్చారు. ఈ సందం రేగా జనసేన డోన్ నియోజకవర్గ నాయ కుడు ఆలా మోహన్ రెడ్డి మరియు ఆవులదొడ్డి ప్రజలు వచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలనిస్తూ రెట్టింపు ఉత్సాహంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బావిపల్లి సతీష్, ఓం ప్రకాష్, సీమ సుధాకర్ రెడ్డి, సీమ సుబ్బారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం మరింత విజయావకాశాలను అందించాలి

- కూటమి నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తూర్పు కాపు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు



**జి సిగడాం , ప్రజాజ్యోతి న్యూస్ :**నూతన సంవత్సరం కూటమి నాయకులకు మరింత విజయావకాశాలను చేకూర్చాలని తూర్పు కాపు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు ఆకాంక్షించారు. ఈ సందరరేగా ఆమదాలవలస ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ను , శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ , ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు ( ఎన్.ఈ.ఆర్ ) , జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ , జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ , తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్ తో పాటు పలువురిని ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందరరేగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సంక్షేమమే ద్యేయంగా క ృషి చేస్తున్నా మీ నాయకత్వం ప్రజలకు అవసరమని , భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజా పరిపాలనకు ఎల్లవేళలా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలి

- ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెలేౌరే కార్పొరేషన్ డైరెక్టర్ మొకర ఆదిబాబు
- టి. ఎన్.టి.యు.సి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఆదిబాబు




**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలో ప్రీపెయిడ్ ఆటో స్టాండ్ టి ఎన్ టి యు సి ఆటో యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలకు ఆంధ్రప్రదేశ్ నాగవంశం వెలేౌరే అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మొకర ఆదిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందరరేగా కేక్ కట్ చేసి ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు జరుపనున్నారు. అనంతరం పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ నాగవంశం వెలేౌరే అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మొకర ఆదిబాబు మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరికి భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని , ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండాలని ఆకాక్షించారు . ఈ నూతన సంవత్సరం వేడుకలు తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించిన టి. ఎన్ .టి.యు.సి ఆటో యూనియన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆటో కార్మికులుగా గత 30 సంవత్సరాలుగా అందరం ఒక కుటుంబంలా ,టి ఎన్ టి యు సి యూనియన్ ఒకే గొడుగు కింద ఉంటూ కష్టసుఖాల్లో ఒక కుటుంబాల్లాగా ఒకరికి ఒకరు తోడుగా కార్మికులుగా అన్నదమ్ములుగా జీవితకాలం కలిసి మెలిసి ఉండాలని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోవరాజు, చిన్న, రామరాజు శివయ్య, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలో ఆటో స్టాండ్ టి ఎన్ టి యు సి అధ్యక్షులు మోత్కూరు మాలాద్రి. ప్రధాన కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు(యాకోబు). టి ఎన్ టి యు సి ముఖ్య నాయకులు గోక నారాయణ. కొరిని దుర్గారావు. కాళ్ల సీతన్న, గుండు దుర్గారావు, కొల్లూరు వెంకట. వాంబే కాలనీ యేసు. తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు సంక్షేమం అభివృద్ధిని అందించడమే టీ డి పి లక్ష్యం.

ఆంధ్రప్రదేశ్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిడిపి నాయకులు.



**డోన్ ప్రజా జ్యోతి ...** పట్టణంలోని ఎం ఎస్ ఆర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ప్రజలందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి నియోజకవర్గ ప్రజలు మరియు డోన్ పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 2025 సంవత్సరం కూటమి ప్రభుత్వ పాలనలో మలుపుగా నిలిచిందని, సంక్షోభాలు, సవాళ్లను అధిగమిస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం దిశగా కూటమి ప్రభుత్వం నడిపిందని పేర్కొన్నారు. 2026 సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ, ప్రజలకు రెట్టింపు సంతోషం, సంక్షేమం మరియు అభివృద్ధిని అందించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తు ందని తెలియజేశారు. అదేవిధంగా యువ నాయకుడు మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి నీ కలిసి నియోజకవర్గ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, నియోజకవర్గ గ్రామాలలోని ప్రజలు, టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# దప్పిలేశ్వరంలో వైభవంగా ప్రత్యేక పూజలు



**బద్వేల్ జనవరి 1 (ప్రజా జ్యోతి న్యూస్) ...** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బద్వేల్ మండలంలోని నక్కలగండి సమీపంలో వెలసియున్న పురాతన చరిత్ర కలిగిన శ్రీశ్రీశ్రీ జగజ్జనని దప్పిలమ్మ తల్లి ఆలయంలో శ్రీ సాయి వసుధా ట్రస్ట్ చైర్మన్ సౌదరి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవో పేతంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి అమ్మవారికి వివిధ రకాల పూలతో అర్చనలు, హోమాలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు సౌదరి వెంకటసుబ్బారెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చెన్నై నుంచి వచ్చిన సినిమా మండలి సభ్యులు సెల్వం మాట్లాడుతూ అమ్మవారి దర్శనంతో అన్ని బాధలు తొలిగిపోతున్నాయని అందుకే నూతన సంవత్సరం రోజున తమిళనాడు నుంచి ఇక్కడికి దర్శనానికి వచ్చానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సౌదరి వెంకటసుబ్బారెడ్డి దంపతులు, సుధాకర్ రెడ్డి, పద్మ న్యాయవాది క ృష? తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి జిల్లా కేంద్రం మార్పుకు వ్యతిరేకంగా జనవరి 2న భారీ ర్యాలీ



**రాయచోటి జనవరి 01 ప్రజా జ్యోతి ...** ఫ యచోటి జిల్లా కేంద్రాన్ని మదనపల్లికి తరలించిన ప్రభుత్వ నిర?యాన్ని వ్యతిరేకిస్తూ రాయచోటి ముస్లిం మైనార్టీ నాయకులు నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ సందఠరేగా రాయచోటి జామియా మస్జీద్ గవర్నమెంట్ సర్కాజీ షరూద్దీన్ మీడియాతో మాట్లాడుతూ, జనవరి 2వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ అనంతరం తానా సర్కిల్ నుంచి రాయచోటి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.కుల, మత, పార్టీలకు అతీతంగా రాయచోటి ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొని తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి లేదా రాయచోటిని కడప జిల్లాలో కలపాలన్న రెండు డిమాండ్లలో ఏదో ఒకటిని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ రెండు డిమాండ్లలో ఏదో ఒకదానిపై ప్రభుత్వం నిర?యం తీసుకునే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని, ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తే పోరాటాన్ని మరింత ఉధ ృతం చేస్తామని ఈ సందఠరేగా హెచ్చరించారు.



**పెద్దకడబూరు జనవరి 1 ( ప్రజా జ్యోతి ) ....**మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మణ ఇంటి ఆవరణలో ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు. మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ,రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న ఈరోజు కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం మంత్రాలయం టౌన్ లోమంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్,రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న ఇంటి ఆవరణలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. తధానంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ జనసేన పార్టీ మండల అధ్యక్షులకు, జనసేనపార్టీ నాయకులకు, కార్యకర్తలకు సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మంత్రాలయం నియోజకవర్గం ప్రజలకు సందేశం ఇస్తూ అందరూ ఆయురారోగ్యాలతో, సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో సుఖ జీవనం సాగించాలని ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని, రాఘవేంద్ర స్వామిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రివర్యులు, శ్రీ కె పవన్ కళ్యాణ్ గారు ఉప ముఖ్యమంత్రి వర్యులు సారథ్యంలో స్వరా?ంధ్ర ప్రదేశ్ దిశగా అభివ ృద్ధి పథంలో దూసుకు వెళుతుందని వాల్మీకి లక్ష్మన్న తెలిపారు. ఈ 2026 కొత్త సంవత్సరంలో రాష్ట్రం అభివ ృద్ధి పథంలో నడుస్తుందని సంక్షేమ పథకాలు సూపర్ గా అమలు చేస్తున్నారని వాల్మీకి బి లక్ష్మన్న ధీమా వ్యక్తం చేశారు. తదనంతరం జాలాడి జైపాల్ కొత్త సైకిల్ మోటార్ను వాల్మీకి బి లక్ష్మన్న చేతుల మీదుగా పని చేయించారు.

ఈ కార్యక్రమంలో పెద్ద పెడబూర్ జనసేన పార్టీ మండల అధ్యక్షులు జి బజారి ( అబ్రహం ), కోసిగి జనసేన పార్టీ మండల అధ్యక్షులు సి వీరారెడ్డి, కౌతాళం మండల నాయకులు చిన్న, ఎర్రి స్వామి, వై నాగేష్, ఈరన్న, ఏసోబు మరియు కోసిగి మండలం నుంచి కరీం స్వామి, నరసింహులు, పెద్ద కడబూర్ మండలం నుంచి పెద్ద కడూరు సింగల్ విండో డైరెక్టర్ ఎస్ అనిమేష్, ఉపాధ్యక్షుడు ఆలీ భాష, ప్రభుదాస్, లింగన్న, జైపాల్, బంగారయ్య మరియు మంత్రాలయం మండలం నుంచి మంత్రాలయం మండల జనసేన పార్టీ అధ్యక్షులు బివి రవిచంద్ర, మిడిల్దిన్ని రాగు, గిడ్డయ్య, పవన్, దుల్లయ్య, వెంకటేష్, అడవి రాగు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన

### ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి, జనవరి 01 ప్రజా జ్యోతి ఎ...** సదుంమండలంఎర్రతివారిపల్లె లో వెలసిన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయం లో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న మిథున్ రెడ్డి . మిథున్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసి, దుస్సాలువాళ్ళతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్దన్ రెడ్డి, దప్పేపల్లి వైఎస్ఆర్సిపి యువ నాయకులు సిద్ధారెడ్డి, ఎంపీటీసీ జగన్ మోహన్ రెడ్డి, జాకీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా పబ్లిసిటీ వింగ్ కార్యదర్శి మల్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు లక్ష్మిరెడ్డి, నాగేంద్రబాబు, సభపతి నాయుడు, నాగ శేషారెడ్డి, నరసింహులు, శవరయ్య, చీమలపెంట విజయ్ కుమార్, శివ నారాయణ, మహేష్, ప్రవీణ్, ముజాహిద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## రామాపురం లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**రామాపురం జనవరి 01 ప్రజా జ్యోతి ఫ**న్నమయ్య జిల్లా రామాపురం మండలం ప్రజలకు మండల సీనియర్ నాయకుడు నల్లగుట్ట పల్లె సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందఠరేగా మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో మండల ప్రజలకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు పడి రైతుల ఇంట సిరులు పండాలని కోరారు. ఈ వేడుకలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు అయోధ్య పురం పెద్దిరెడ్డి. సీనియర్ నాయకులు మార్పురి ఆదిరెడ్డి, అమర్నాథ్, ఆంజనేయులు, జగదీష్, అంజి, వెంకటేష్ తదితరులు అంగరంగ వైభవంగా నూతన సంవత్సర వేడుకలు తెలిపారు

## నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఆర్డీవో చంద్రమోహన్



**బద్వేల్ జనవరి 1 (ప్రజా జ్యోతి న్యూస్) ...** బద్వేల్ పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గ ృహంలో నూతన సంవత్సర వేడుకలను హాస్టల్ విద్యార్థుల మధ్య బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ నిర్వహించారు. విద్యార్థులతో కేక్ కట్ చేయించి అనంతరం వారికి స్వీట్లు పండ్లు ఫలహారాలను డివిజనల్ సిబ్బందిచే పంచిపెట్టారు, వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ చక్కటి క్రమశిక్షణతో మంచి ఆరోగ్య పద్ధతులు పాటించి విద్యను అభ్యసించి తల్లితండ్రులకు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా విద్యను అభ్యసించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వాకమల నరసింహారెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ. షైక్ హైఫా, హాస్టల్ వార్డెన్లు సుభాష్ చంద్ర, మధుసూదన్ రెడ్డి, లక్ష్మీదేవి, ఇతర అధికారులు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చర్చిలకు కేకులను పంపిణీ చేసిన పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి)

**జి.కొండూరు:( డిసెంబర్ 01,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):**
మైలవరం నియోజకవర్గం జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు,తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు,పజ్జూరు వెంకటేశ్వరరావు ( బుల్లి),నూతన సంవత్సరం పురస్కరించుకొని జి.కొండూరు మండల కేంద్రము లోని సుమారు 24 చర్చిలకు కేకులను అందచేశారు.ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట క ృష? ప్రసాద్, ప్రతి ఒక్కరూ సంతోషంతో కొత్త సంవత్సరం జరుపుకోవాలని ఇచ్చిన పిలుపు మేరకు, కొత్త సంవత్సరంలో అందరికి మంచి జరగాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు ,పటాపంచుల నరసింహారావు ,మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ , మాజీ సర్పంచ్ చందా నాగయ్య , జి,కొండూరు పాక్స్ అధ్యక్షులు శ్రీనివాసరావు , గ్రామ పార్టీ సెక్రటరీ బడుగు రమేష్ , బేతపూడి ఏసు , మహిళా నాయకురాలు నాగారత్నం, కందుల విశ్వ కుమార్ , యూనిట్ కో యూనిట్ ఇంచార్జ్ లు బెజవాడ గణపతి రావు,పజ్జూరు శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఈమని ఆధ్వర్యంలో పలు ప్రార్ధనా మందిరాల్లో వస్త్రాల పంపిణీ...!!!

**జి.కొండూరు:( జనవరి 01,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):**
మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండల పరిధిలో ఆత్కూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, చెవుటూరు సొసైటీలో అధ్యక్షులు ఈమని మురళీక ృష? ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బుధవారం చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగానే ఆయన మాట్లాడతూ 250 మందికి రూ.60వేల వ్యయంతో పలు ప్రార్ధనా మందిరాల్లో వీటిని అందజేసినట్లు తెలిపారు. ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఏడాది ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయటం మనసుకు ఎంతో సంత ృప్తినిస్తుందని ఈమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈమని మురళీక ృష?,ఈమని శ్రీనివాసరావు,మెండెం వెంకట్రావు మంద జార్జ్, ఇస్రాయలు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈమని ఆధ్వర్యంలో పలు ప్రార్ధనా మందిరాల్లో వస్త్రాల పంపిణీ...!!!




జి.కొండూరు:( డిసెంబర్ 01,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు): మైలవరం నియోజక వర్గం జి. కొండూరు మండల పరిధిలో ఆత్కూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు, చెవుటూరు సొసైటీలో అధ్యక్షులు ఈమని మురళీక ృష? ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బుధవారం చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగానే ఆయన మాట్లాడతూ 250 మందికి రూ.60వేల వ్యయంతో పలు ప్రార్ధనా మందిరాల్లో వీటిని అందజేసినట్లు తెలిపారు. ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఏడాది ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయటం మనసుకు ఎంతో సంత ృప్తినిస్తుందని ఈమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈమని మురళీక ృష?,ఈమని శ్రీనివాసరావు,మెండెం వెంకట్రావు మంద జార్జ్, ఇస్రాయలు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పజ్జూరు రవికుమార్( వెంకయ్య) పుట్టినరోజు వేడుకలు...!!!



**జి.కొండూరు:( డిసెంబర్ 01,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):**మండల కేంద్రమైన జి.కొండూరులో గురువారం జి. కొండూరు గ్రామానికి చెందిన టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య) పుట్టినరోజు వేడుకలు పాత శివసాయి హొటల్ ఎదురుగా మామిడి తోటలో ఘనంగా జరిగాయి.ఈ పుట్టినరోజు రోజు వేడుకలకు ముఖ్య అతిథిగా జంపాల సీతరామయ్య, తదితరుల నాయకులు హాజరై... పజ్జూరు రవికుమార్ (వెంకయ్య) తో కేక్ కట్ చేయించి, శాలువాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగానే వారు మాట్లాడతూ... పజ్జూరు రవికుమార్ (వెంకయ్య) ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, మరింతగా ప్రజలకు సేవ చేసే భాగ్యం వారికి కల్పించాలని, రాబోవు రోజుల్లో రాజకీయంగా అనేకమైన ఉన్నతమైన పదవులు పొందాలని వారు కోరారు.ఈ సందర్భంగానే జి.కొండూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, కార్యదర్శి లంక నాగేశ్వరరావు(నాని), గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ మాట్లాడుతూ....నేడు నూతన సంవత్సరం అలాగే పజ్జూరు రవికుమార్( వెంకయ్య) పుట్టినరోజు వేడుకలు ఒకే రోజు కావడం శుభ పరిణామం అని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలన్నారు. అనంతరం మామిడి తోటలో తేనేటి విందును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, జి.కొండూరు మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, కార్యదర్శి లంక నాగేశ్వరరావు (నాని), గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్, కొల్లి నాగేశ్వరరావు,చెవుటూరు సొసైటీ చైర్ పర్సన్ ఈమని మురళీక ృష?,జి.కొండూరు సొసైటీ చైర్ పర్సన్ పజ్జూరు శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షులు పటాపంచల నరసింహారావు, లంక రామక ృష?, ఉయ్యూరు చంద్రశేఖర్, ఉయ్యూరు రమణ, చనుమోలు కుమార్ (బాబు),బాధినేని సీతారామరాజు,భట్టిప్రోలు నాగేంద్ర బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాతగా జనసేన కార్యదర్శి.. డిజాస్టర్ దర్శకుడితో పవన్ సినిమా

పవన్ కల్యాణ్ హీరోగా, సురేందర్ రెడ్డి దర్శకత్వంలో కొత్త సినిమాను ప్రకటించారు. జనసేన ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. తాజాగా అధికారికంగా ప్రకటించారు. ఈ మూవీలో పవన్ విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. వీరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని చాలారోజుల క్రితమే ప్రకటించారు. దర్శకుడు సురేంద్ర రెడ్డి 2023లో తెరకెక్కించిన ఏజెంట్ సినిమా భారీ డిజాస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ మూవీ తర్వాత ఆయన మరో సినిమా ప్రకటించలేదు. అయితే, తాజాగా పవన్ కల్యాణ్‌తో సినిమా చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. వక్కంతం వంశీ ఈ ప్రాజెక్ట్‌కు కథ అందిస్తున్నాడు. అయితే, డైరెక్టర్ సురేందర్ రెడ్డి ఇప్పటికే రవితేజకు ఈ కథను వినిపించారని సమాచారం. పలు కారణాల వల్ల షూటింగ్ వరకు చేరలేదని టాక్ వుంది. గతంలో ఆయన తెరకెక్కించిన సైరా నరసింహారెడ్డి, ఏజెంట్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో సరైన కథ కోసం సురేంద్ర రెడ్డి ప్లాన్ చేస్తుండగా వక్కంతం వంశీ చెప్పిన కథతో పవన్ వద్దకు వెళ్లడంతో ఆయన ఓకే చేసినట్లు సమాచారం. హైదరాబాద్‌లో గన్ కల్చర్ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రానుందని తెలుస్తోంది. అయితే, ఇదే స్టోరీని రవితేజకు చెబితే నో అన్నారని టాక్ ఉంది. నిర్మాత రామ్ తాళ్లూరి గతంలో రవితేజతో నేల టికెట్టు, డిస్కో రాజా చిత్రాలను నిర్మించారు.

## ఓటీటీలో 'రాజ్ తరుణ్' సినిమా.. ఈ ఏడాది ఫస్ట్ సినిమా ఇదే



రాజ్ తరుణ్ నటించిన 'పాంచ్‌మినార్' సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ఈ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఇప్పటికే అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. కానీ, తాజాగా మరో ఓటీటీలోకి ఈ మూవీ వచ్చేసింది. రామ్ కడుముల దర్శకత్వం వహించిన ఈ మూవీలో రాశీ సింగ్ హీరోయిన్ కాగా బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి ముఖ్య పాత్రలు పోషించారు. జనవరి 1 నుంచి ఆహా తెలుగు ఓటీటీలో పాంచ్ మినార్ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. థియేటర్‌లో పెద్దగా ప్రేక్షకులను ఈ మూవీ మెప్పించలేకపోయింది. దీంతో కేవలం వారానికే అమెజాన్ ప్రైమ్‌లో మొదటగా స్ట్రీమింగ్‌కు వచ్చేసిన విషయం తెలిసిందే.. గోవిందరాజు సమర్పణలో మాధవి, ఎంఎస్‌ఎం రెడ్డి ఈ మూవీని నిర్మించారు. ఆహాలో ఈ ఏడాది ఫస్ట్ సినిమా ఇదే కావడం విశేషం.

**కథేంటి..?**

కిట్టు (రాజ్ తరుణ్) నిరుద్యోగి. ఉద్యోగం సంపాదించే క్రమంలో ఈజీగా డబ్బులు సంపాదించాలనుకుంటాడు. బిట్‌కాయిన్ స్కామ్ ఐదు లక్షలు పోగొట్టుకుంటాడు. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు క్యాబ్ డ్రైవర్‌గా మారతాడు. ఒకసారి ఇద్దరు హంతకులు కిట్టు క్యాబ్ బుక్ చేసుకుని అతడి ముందే ఓ హత్య చేస్తారు. వాళ్ల ముందు చెవిటివాడిగా నటించి తప్పుకున్న కిట్టు తర్వాత ఏం చేశాడు? అదేరోజు కిట్టుకు కోట్ల రూపాయల డబ్బు ఎలా వచ్చింది? దాంతో ఏం చేశాడు? అన్నది ఓటీటీలో చూడాల్సిందే!

## అరబ్ దేశాల్లో నిషేధం, అయినా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ .. 'ధురంధర్'తో సారా అర్జున్ రేర్ ఫీట్



'ధురంధర్'ఒ ప్రస్తుతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న సినిమా. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, 'యూరి: ది సర్జికల్ స్ట్రైక్స్' ఫేమ్ ఆదిత్య ధర్ నిర్మించి తెరకెక్కించిన ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మోస్తరు అంచనాల మధ్య విడుదలైనప్పటికీ, మొదటి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద గట్టి సందడి చేస్తూ దూసుకుపోతోంది. పాకిస్థాన్ తీవ్రవాదం, భారత్‌పై జరుగుతున్న కుట్రలను రియలిస్టిక్‌గా చూపించిన విధానం కారణంగా ఈ సినిమాపై అరబ్ దేశాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో 'ధురంధర్' విడుదలకు నిషేధం విధించారు. సినిమాలో కీలక ఘట్టాల్లో దుబాయ్ సహా గల్ఫ్ దేశాల ప్రస్తావన ఉండటమే ఈ నిషేధానికి ప్రధాన కారణమని బాలీవుడ్ వర్గాలు, ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్స్ చెబుతున్నారు. అయితే అరబ్ దేశాల్లో నిషేధం ఉన్నప్పటికీ, భారత్‌తో పాటు యూరప్, ఉత్తర అమెరికా మార్కెట్లలో ఈ సినిమా రికార్డు స్థాయిలో వసూళ్లు రాబడుతోంది. వరల్డ్ బాక్సాఫీస్ వద్ద ఇప్పటివరకు రూ.1100 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సాధించి, ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా 'ధురంధర్' నిలిచింది. ఈ ఘన విజయం సినిమాలో నటించిన నటీనటులందరికీ ఊహించని స్థాయి పాపులారిటీని తెచ్చిపెట్టింది.ఇక ఈ చిత్రంతో ప్రత్యేకంగా వార్తల్లో నిలుస్తున్నది హీరోయిన్ సారా అర్జున్. రణ్‌వీర్ సింగ్‌కు జోడీగా నటించిన సారా ఈ సినిమాతో రేర్ ఫీట్ సాధించింది. ఆరేళ్ల వయసులోనే చైల్డ్ ఆర్టిస్ట్‌గా చియాన్ విక్రమ్ నటించిన 'దైవ తిరుమగల్' (తెలుగులో 'నాన్న') చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టిన సారా, తొలి సినిమాతోనే అవార్డులు అందుకుంది. ఇప్పటివరకు 17 సినిమాల్లో బాలనటిగా నటించిన ఆమె, మణిరత్నం తెరకెక్కించిన 'పొన్నియిన్ సెల్వన్'లో యంగ్ నందినిగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు కేవలం 20 ఏళ్ల వయసులోనే హీరోయిన్‌గా తొలి చిత్రంతో రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకుంది సారా అర్జున్. భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత చిన్న వయసులో హీరోయిన్‌గా వెయ్యి కోట్ల సినిమా సాధించిన నటిగా ఆమె రికార్డు సృష్టించింది. సాధారణంగా ఈ ఫీట్‌ను హీరోయిన్లు 30 ఏళ్ల వయసులో సాధిస్తే, సారా మాత్రం అది కూడా తొలి సినిమాతోనే సాధించడం విశేషంగా మారింది.సారా అర్జున్ తండ్రి కూడా నటుడే కావడం మరో విశేషం. ఆమె తండ్రి రాజ్ అర్జున్, హిందీతో పాటు తెలుగులో 'డియర్ కామ్రేడ్' వంటి చిత్రాల్లో నటించారు. నట వారసత్వంతో చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి వచ్చిన సారా, ఇప్పుడు హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఇక గుణశేఖర్ తెరకెక్కిస్తున్న 'యుఫోరియా' చిత్రంతో 2026లో తెలుగు ప్రేక్షకులను హీరోయిన్‌గా పలకరించనుంది సారా అర్జున్.

## మళ్లీ రషీద్‌కే పగ్గాలు.. అఫ్గనిస్థాన్ స్క్వాడ్‌లో ఆల్‌రౌండర్లకే పెద్దపీట!



కొత్త ఏడాది ఆరంభంలోనే క్రికెట్ అభిమానులకు పూనకాలు తెప్పించేందుకు పొట్టి ప్రపంచకప్ సిద్ధమవుతోంది. ఫిబ్రవరిలో మొదలయ్యే ఈ విశ్వ క్రీడా పోటీల కోసం అఫ్గనిస్థాన్ సెలెక్టర్లు స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీకి ఐదుగురు ఆల్‌రౌండర్లతో పటిష్టమైన బృందాన్ని ప్రకటించారు. రషీద్ ఖాన్ కెప్టెన్‌గా 15మందితో కూడిన స్క్వాడ్‌న వరల్డ్ కప్ బరిలోకి దిగనుంది. టీ20ల్లో సంచలన విజయాలకు కేరాఫ్ అయిన అఫ్గనిస్థాన్ ఈసారి ప్రపంచకప్‌లో సత్తా చాటాలనుకుంటోంది. రెండేళ్ల క్రితం రషీద్ ఖాన్ సారథ్యంలో పాకిస్థాన్‌కు షాకిచ్చిన కాబూలీ టీమ్.. సెమీస్ వరకూ వెళ్లింది. ఈసారి అంతకుమించి అంటే ఫైనల్, అదృష్టం కలిసొస్తే తొలి ఐసీసీ టైటిల్ ఒడిసిపట్టాలని రషీద్ సేన పట్టుదలతో ఉంది. ఉపఖండంలో, ఐపీఎల్‌లో ఆడని అనుభమున్న రషీద్, నబీ, నూర్ అహ్మద్, రహ్మనుల్లా గుర్బాజ్, ఒమర్‌జాయ్ వంటి ఆల్‌రౌండర్లు అఫ్గనిస్థాన్‌కు కొండంత బలం కానున్నారు. ఫిబ్రవరిలో మొదలయ్యే పొట్టి ప్రపంచకప్ కోసం వికెట్ కీపర్లుగా రహ్మనుల్లా గుర్బాజ్, మొహమ్మద్ ఇషాక్ ఎంపికయ్యారు. బౌలింగ్ విభాగంలో మిస్టరీ స్పిన్నర్ నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, ఫజల్‌హక్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్ ఉన్నారు. మెగా టోర్నీ గ్రూప్ దశలో ఫిబ్రవరి 8న న్యూజిలాండ్‌ను రషీద్ సేన ఢీకొట్టనుంది.

అఫ్గనిస్థాన్ టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ : రషీద్ ఖాన్(కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, సెదీకుల్లా అటల్, ఫజల్ హక్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్, మొహమ్మద్ ఇషాక్, షహీదుల్లా కమల్, మొహమ్మద్ నబీ, గుల్బదిన్ నబీ, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, దార్విష్ రసూలి. ఇబ్రహీం జర్దానీ.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,